నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 261 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 10 మంగళవారం,డిసెంబర్,2024 | పేజీలు : 4+ | ₹3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# తెలంగాణ తల్లి బహుజనుల అమ్మ








## నాలుగు కోట్ల బిడ్డల భావోద్వేగం

**హైదరాబాద్ / నగరనిజం :** పదేళ్లపాటు వివక్షకు గురైన తెలంగాణ తల్లిఒక కుటుంబం కోసం రాష్ట్రాన్ని సాధించలేదుసంక్షోభం నుంచి సంక్షేమం వైపు.. భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తాంతెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితెలంగాణను సంక్షోభం నుంచి సంక్షేమం వైపు, అవినీతి నుంచి అభివృద్ధి వైపు, విధ్వంసం నుంచి పునర్నిర్మాణం వైపు తీసుకెళ్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి సంవత్సరం పూర్తి చేసుకుంటున్న సందర్భంలో భవిష్యత్ కార్యాచరణపై రాబోయే రోజుల్లో శాసనసభలో విధివిధాలను ప్రకటించి, వాటిపై చర్చించి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తామని స్పష్టంచేశారు.సోమవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావుతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.తొలుత రాష్ట్ర గీతం గేయ రచయిత అందెశ్రీ, తెలంగాణ తల్లి విగ్రహ రూపకర్త ప్రొఫెసర్ గంగాధర్, తెలంగాణ తల్లి శిల్పి రమణారెడ్డిని సీఎం సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ విగ్రహావిష్కరణ కార్యక్రమం చరిత్ర పుటల్లో నిలిచిపోతుందన్నారు. మొదటి ఏడాది పూర్తి చేసుకుంటు న్న సందర్భంలో అందెశ్రీ, ప్రొఫెసర్ గంగాధర్, శిల్పి రమణారెడ్డిని సన్మానించుకోవ డం ద్వారా కవులు, కళాకారులకు సముచిత గౌరవాన్ని ఇచ్చామని చెప్పారు.

### తెలంగాణ తల్లికి వివిధ రూపాలు

ఉద్యమ సమయంలో ఆలే నరేంద్ర, విజయశాంతి, కేసీఆర్, ఇతర ఉద్యమకారులు ఆయా రాజకీయ పార్టీల ఆలోచన, విధివిధానాల ప్రకారం పార్టీలు తెలంగాణ తల్లికి వివిధ రూపాలు ఇచ్చారని చెప్పారు. కానీ, రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పాలకులు తెలంగాణ తల్లి రూపం ఇలా ఉండాలని నిర్ణయించలేదన్నారు. బహుజనులు పిడికిలి బిగించి సాధించుకున్న తెలంగాణలో వారి ఆకాంక్ష మేరకు తండాల్లో, గూడే ల్లో, పల్లెల్లో కనిపించే అమ్మే తెలంగాణ తల్లి రూపమని చెప్పారు. తెలంగాణ తల్లిని చూస్తే తన కన్నతల్లి ప్రతిరూపం స్ఫురిస్తోందన్నారు.

### పదేళ్లు వారి గురించే ఆలోచన

భూలోకంలో ఏ ప్రాంతానికైనా, ఎవరికైనా గుర్తింపు తల్లితోనే వస్తుందని సీఎం చెప్పారు. 4 కోట్ల తెలంగాణ ప్రజలు దశాబ్దంపాటు పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో తెలంగాణ తల్లిని సచివాలయంలో ప్రతిష్ఠించుకోవడం గర్వకారణమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మన సంస్కృతిపై దాడి చేయడమే కాదు, అవహేళ చేశారని, అవమా నించిన సందర్భాలను చూశామన్నారు.ఆ సమయంలో విద్యార్థులు, ఉద్యమకారులు అమరులై సాధించుకున్న రాష్ట్రంలో తెలంగాణ తల్లిని గౌరవించుకుంటామని అందరం అనుకున్నామన్నారు. కానీ పదేళ్ల పాటు ఒక వ్యక్తి, ఒక రాజకీయ పార్టీ.. వారి గురించి మాత్రమే ఆలోచించించారని, ప్రజల ఆకాంక్షలను పక్కనపెట్టారని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డక ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని తమ సహచర మంత్రులతో చర్చించి తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

### ఆకాంక్షలకు విరుద్ధంగా..

నాడు తెలంగాణ యువకులు, ఉద్యమకారులు తమ వాహనాలపైనే కాదు, గుండెలపై కూడా 'టీజీ' అని రాసుకున్నారని గుర్తుచేశారు. కానీ నాటి ప్రభుత్వం ఉద్యమకారుల ఆకాంక్షలకు వ్యతిరేకంగా వాహనాలకు 'టీజీ'కి బదులుగా టీఎస్‌గా నామకరణం చేసి వారి ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరించిందని చెప్పారు అందుకే తమ సర్కారు ఏర్పడిన వెంటనే ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగునంగా 'టీజీ'ని అధికారికంగా అమల్లోకి తీసుకొచ్చామన్నారు. నాడు తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపి, ఉద్యమ కారులకు స్ఫూర్తినిచ్చి, రాష్ట్ర సాధనలో ఎంతో మంది కవులు, కళాకారులు గొంతెత్తి పాడిన అందెశ్రీ గీతం 'జయ జయహే తెలంగాణ'ను గత సర్కారు రాష్ట్ర గీతంగా ఆవిష్కరించలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అందెశ్రీని సంప్రదించి వారి ఆలోచనల మేరకు రాష్ట్ర గీతంగా ప్రకటించుకోవడమే కాదు, రాష్ట్ర పరిపాలనకు గుండెకాయ లాంటి సచివాలయంలో కవి అందెశ్రీని సంన్మానించుకోవడం తనకు జీవితకాలం గుర్తుండే మధుర జ్ఞాపకమన్నారు.

### ఉద్యమం కోసం సర్వం ఒడ్డిన తొమ్మిది మందికి గుర్తింపు

తెలంగాణ కోసం సర్వం కోల్పోయి, ప్రభుత్వ గుర్తింపునకు నోచుకోక ఇబ్బంది పడుతున్న 9 మంది కవులు, ప్రముఖలను గుర్తించి, గౌరవించి.. వారిని ఆదుకోవాలని నిర్ణయించినట్టు సీఎం పేర్కొన్నారు.గూడ అంజయ్య, ప్రజా యుద్ధనౌక గద్దర్, బండి యాదగిరి, అందెశ్రీ, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్‌తేజ, జయరాజు, పాశం యాదగిరి, ఎక్కా యాదగిరి రావును ప్రభుత్వం గుర్తిస్తోందన్నారు. వీరికి ఫ్యూచర్ సిటీలో 300 గజాల ఇంటి స్థలం ఇవ్వడమే కాకుండా, రూ.కోటి నగదు, తామ్ర పత్రం అందించనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. తెలంగాణ హృదయ చిహ్నంగా తెలంగాణ తల్లిని విగ్రహరూపంలో ఆవిష్కరించుకోవడంపై సీఎస్ శాంతి కుమారి హర్షం వ్యక్తం చేశారు.

### తలెత్తుకునేలా విగ్రహం: డిప్యూటీ సీఎం భట్టి

ప్రజలు తలెత్తుకునేలా, అమ్మ, అక్క, నానమ్మలకు ప్రతిరూపంగా తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించుకున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. దశాబ్దాలపాటు సాగిన తెలంగాణ పోరాటాన్ని అర్థం చేసుకున్న సోనియా గాంధీ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధం గా నాటి కేంద్ర హెూంమంత్రి చిదంబరంతో రాష్ట్ర ఆవిర్భావానికి సంబంధించిన ప్రకటన చేయించిన రోజు ఇదని గుర్తుచేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం చేశారని ప్రతిపక్షాలు ప్రశ్నించడంపై భట్టి కౌంటర్ ఇచ్చారు. 56 వేల ఉద్యోగాలు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని స్పష్టంచేశారు.కార్యక్రమంలో స్పీకర్ గడ్డంప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంపీ బలరాంనాయక్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత కోదండరెడ్డి, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, రాంచంద్రునాయక్, మేయర్ విజయలక్ష్మి, సిరిసిల్ల రాజయ్య, కే కేశవరావు, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, పాయం వెంకటేశ్వర్లు, మందుల సామేల్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### స్వేచ్ఛ కోసం తెలంగాణ తెచ్చుకున్నం

తాము తీసుకుంటున్న నిర్ణయాల వల్ల కొంతమందికి బాధ, ఆవేదన, దుఃఖం ఉండొచ్చొని సీఎం రేవంత్ పేర్కొన్నారు. తమ నిర్ణయాలు వాళ్ల రాజకీయ పార్టీ మనుగడకు ప్రమాదకరంగా మారుతాయని అనుకోవచ్చన్నారు. కానీ ఒక కుటుంబం కోసమో, ఆ రాజకీయ పార్టీ కోసమో తెలంగాణను సాధించుకోలేదని స్పష్టంచేశారు.నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ కోసం, ప్రజాస్వామిక పరిపాలన కోసం, బహుజనుల ఆత్మ గౌరవాన్ని చాటిచెప్పడం కోసం రాష్ట్రాన్ని తెచ్చుకున్నట్లు చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నామని, తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా పదేళ్లు నిర్లక్ష్యానికి గురయ్యామన్నారు.అలాంటి అవమానాలు ఇక మీదట ఉండొద్దన్న ఉద్దేశంతో టీజీ మార్చడం, జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గేయంగా ప్రకటించుకోవడం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నట్లు చెప్పారు. ఇక మీదట ప్రతి ఏడాది ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ వేడుకలను ప్రభుత్వ పరంగా గ్రామ, మండలం, జిల్లా, రాష్ట్రస్థాయిలో నిర్వహించుకోనున్నట్లు వివరించారు.

### నిండైన రూపం

ఎవరు కాకతీ! ఎవరు రుద్రమ ! ఎవరు రాయలు ! ఎవరు సింగన ! అంతా నేనే ! అన్నీ నేనే ! అలుగు నేనే ! పులుగు నేనే ! వెలుగు నేనే ! తెలుగు నేనే!' అని దాశరథి చెప్పినట్లుగా.. తెలంగాణ పౌరుషాన్ని మాతృత్వపు మమకారాన్ని, త్యాగాన్ని, సబ్బండ వర్గాలు ఆశల్ని రంగరించుకున్న నిండైన తల్లి రూపం



ఆవిష్కరణ ఒక చారిత్రక ఘట్టం. అందరం దీనికి సాక్షీభూతులు కావడం అదృష్టం

**- సీఎస్ శాంతి కుమారి**

### పముఖులకు నజరానా

గూడ అంజయ్య, గద్దర్, బండి యాదగిరి, అందెశ్రీ, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ, జయరాజు, పాశం యాదగిరి, ఎక్కా యాదగిరిరావులకు ఫ్యూచర్ సిటీలో 300 గజాల స్థలం, రూ.కోటి నగదు, తామ్రపత్రం.

### సీఎం రేవంత్‌రెడ్డి
### ఆత్మగౌరవ ప్రతీక

తెలంగాణ తల్లి విగ్రహం కేవలం విగ్రహం మాత్రమే కాదు.. తెలంగాణ జాతి ఆత్మగౌరవ ప్రతీక. విగ్రహ పీఠంలోని నీలం వర్ణం 'గోదా వరి, కృష్ణమ్మలు తల్లీ నిను తడపంగ..' అన్న అందెశ్రీ గీతంలోని తెలంగాణ జల దృశ్యానికి ప్రతీక. ఆకుపచ్చ వర్ణం.. పచ్చని నేలల్లో పసిడి సిరులు పండంగ అన్న సస్యశ్యామల వ్యవసాయ కీర్తికి సంకేతం. ఎరుపు వర్ణం.. మార్పునకు, ప్రగతికి, చైతన్యానికి ప్రతీక. బంగారు వర్ణం.. శుభానికి, ఐశ్వర్యానికి, సమృద్ధికి నిదర్శనంగా నిలబడుతుంది.

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

కలెక్టరేట్లలో విగ్రహాలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్లు, ఎస్పీ కార్యాలయాలు, మండల కార్యాలయాల్లో అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాలను ఏర్పాటు చేస్తాం. తెలంగాణ ఏర్పాటుపై 2009 డిసెంబర్ 9న వెలువడిన ప్రకటన చరిత్రలో నిలిచిపోతుంది. ఈ తేదీని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సోనియాగాంధీ జన్మదినం రోజు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ జరగడం ముదావహం.

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
### చర్చకు అవకాశం

తెలంగాణ తల్లి విగ్రహాన్ని గతంలో ఎప్పుడూ అధికా రికంగా ఏర్పాటు చేయలేదు. విగ్రహం ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై శాసనసభలో చర్చకు అవకాశం ఇస్తున్నాం. ప్రతిపక్షాలు తమ గళాన్ని వినిపించాలని కోరుకుం టున్నాం. ఈ వేడుక రోజున బీఆర్‌ఎస్ సభ్యులు, ఆ పార్టీ అధినేత సభకు రాకపోవడం సరికాదు. 2009 డిసెంబర్ 9న తెలంగాణపై సోనియా గాంధీ విడుదల చేసిన ప్రకటనకు గుర్తుగా వేడుక నిర్వహిస్తున్నాం.

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
### కలెక్టరేట్లలోనూ తెలంగాణ తల్లి విగ్రహాలు

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్లు, ఎస్పీ కార్యాలయాలు, మండల కార్యాలయాల్లోనూ అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాలను ఏర్పాటు చేస్తామని రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటుపై 2009 డిసెంబర్ 9న వెలువడిన ప్రకటన చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు. ఈ తేదీని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

### రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి
### సాకులతో బీఆర్‌ఎస్ సభ్యుల గైర్హాజరు..

తెలంగాణ తల్లి విగ్రహాన్ని గతంలో ఎప్పుడూ అధికారికంగా ఏర్పాటు చేయలేదని శాసనసభ వ్యవహారాలు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. విగ్రహం ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై చర్చకు

2



నగరనిజం

10 మంగళవారం,డిసెంబర్,2024

## మెయిన్ పేజీ తరువాయి

అవకాశం ఇస్తున్నామని తెలిపారు. ప్రతిపక్షాలు తమ గళాన్ని వినిపించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ వేడుక రోజున బీఆర్ఎస్ సభ్యులు, ఆ పార్టీ అధినేత సభకు రాకపోవడం సరికాదన్నారు.అసెంబ్లీ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించి.. సాకులతో సభకు రాకుండా పోయారని, భేషజాలు, రాజకీయాలను పక్కన పెట్టి సభ్యులందందరూ సభకు రావాలని తాము కోరుకున్నామన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి ఎదురైన ప్రొటోకాల్ సమస్యపై స్పీకర్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని మంత్రి కోరారు. 2009 డిసెంబర్ 9న తెలంగాణపై సోనియా గాంధీ విడుదల చేసిన ప్రకటనకు గుర్తుగా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ వేడుక నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు.

**ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**విగ్రహాన్ని చూస్తే మా నానమ్మ గుర్తుకు వచ్చింది..**

తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూసినప్పుడు మా నానమ్మ, అమ్మమ్మ గుర్తొచ్చారని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంబురపడ్డారు. పట్టుదల, తెగింపునకు ప్రతిరూపాలు ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాలు అని కొనియాడారు.తాను కూడా ఉస్మానియా వర్సిటీ విద్యార్థినవడం గర్వంగా ఉందన్నారు. 2009 డిసెంబర్ 9న సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రాష్ట్రప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు ప్రకటన విడుదలైందని గుర్తుచేశారు. అనంతరం జరిగిన పరిణామాలపై నాటి ఉమ్మడి ఏపీ అసెంబ్లీలో తీర్మానం ఆమోదానికి నోచుకుందన్నారు.

**వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**గత ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిందా ?**

పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా ఆవిష్కరించలేదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క గుర్తుచేశారు. తాము ఆవిష్కరించిన తెలంగాణ తల్లి విగ్రహంలో ఇక్కడి ప్రజల అస్తిత్వం, ఆత్మగౌరవం, పోరాటం, శ్రమైక జీవనం, తల్లి ఆశీర్వచనం ఉన్నాయని స్పష్టం చేశారు.
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోదరి కవితకు దేవతా విగ్రహ రూపాన్ని ఇచ్చినట్లుగా, వారు రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహం ఉంటుందని అభిప్రాయపడ్డారు. 'జయ జయహే తెలంగాణ' పాటను కనీసం రాష్ట్ర గీతంగా చేయాలని ఆలోచన కూడా ఆ ప్రభుత్వా రాలేదని మండిపడ్డారు.ఉద్యమ సమయంలో తెలంగాణ గుర్తింపును బీఆర్ఎస్ శ్రేణులు టీజీగా ప్రకటించాయని, కానీ.. ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత టీఎస్‌గా మార్చిందని గుర్తుచేశారు. నాడు మారుమాట్లాడని బీజేపీ ఇప్పుడెందుకు రంకెలు వేస్తుందో అర్థం కావడం లేదన్నారు. తెలంగాణ తమ ఊపిరి అని చెప్పుకొని, ఆ పేరుతో అధికారంలోకి వచ్చి, పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్‌కు ఇప్పుడా సోయి ఎటు పోయిందని ప్రశ్నించారు.

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క**

**టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారినప్పుడే పార్టీ కథ ముగిసింది**

టీఆర్ఎస్ అనే పార్టీ బీఆర్ఎస్‌గా మారినప్పుడే ఆ పార్టీ కథ ముగిసిందని, ఆ పార్టీతో ప్రజలు బంధం తెంపుకొన్నారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభిప్రాయపడ్డారు. సోనియాగాంధీ లేకుంటే అసలు తెలంగాణ వచ్చేదా? అని ప్రశ్నించారు. ఇదే విషయాన్ని ఓసారి నాటి సీఎం కేసీఆర్ అసెంబ్లీ వేదికగా ప్రస్తావించారని గుర్తుచేశారు.
ప్రత్యేక రాష్ట్ర ప్రకటన వచ్చిన రోజు 4 కోట్ల మంది ప్రజల కోరిక నెరవేరిన రోజు అని అభిప్రాయపడ్డారు. ఇదే రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ చేస్తుంటే ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. పైగా అసెంబ్లీకి రాకుండా నిరసనలు తెలపడం దారుణమని దుయ్యబట్టారు.

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**అసలైన తెలంగాణవాదులకు ప్రాధాన్యం..**

గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన విగ్రహాలు బీఆర్ఎస్‌కు చెందినవని, ఆ ప్రభుత్వం ఏనాడూ అధికారికంగా విగ్రహ ఆవిష్కరణ చేయలేదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి ఓ వ్యక్తికి, లేదా ఒక కుటుంబానికి పరిమితం కాకూడదని అభిప్రాయపడ్డారు. అన్ని జిల్లాల కలెక్టరేట్లు, ఎస్పీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటు చేస్తామన్నారు.రాచరికపు పోకడలు లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామన్నారు. అసలు సిసలైన తెలంగాణవాదులకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు అందరూ సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ చిహ్నం మార్పుపైనా చర్చ జరుగుతోందన్నారు. రాష్ట్రానికి అధికారిక గేయం లేకుంటే తమ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు.

**మంత్రి బీసీ సంక్షేమశాఖ పొన్నం ప్రభాకర్**

**బీజేపీ తలుచుకుంటే ముందే రాష్ట్రం వచ్చేది..**

జార?ండ్, ఉత్తరాంచల్, ఛత్తీస్‌గఢ్ ప్రత్యేక రాష్ట్రాలు ఏర్పడినప్పుడు, తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష కూడా బలంగా ఉండేదని ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గుర్తుచేశారు. బీజేపీ తలచుకుంటే అప్పుడే రాష్ట్రం ఏర్పడేదని, కానీ బీజేపీ ఆ పని చేయలేదని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడితే సీమాంధ్రలో కాంగ్రెస్‌కు తీరని నష్టం జరుగుతుందని తెలిసినా, నాటి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. పార్టీ తరఫున గొప్ప త్యాగం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణను ప్రతిఒక్కరూ స్వాగతించాలని పిలుపునిచ్చారు.

**ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**సోనియాగాంధీ వల్లే తెలంగాణ**

తెలంగాణ ఏర్పాటుకు కారణం సోనియాగాంధీ అని, ఆమెను రాష్ట్రప్రజలు ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చేందుకు ఆమె ఎంతో చొరవ చూపారని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం టీపీసీసీ నాడు శ్రీకృష్ణ కమిషన్‌కు వెయ్యి పేజీల నివేదిక ఇచ్చిందని గుర్తుచేశారు. హైదరాబాద్ రాజధానిగా ఉండే తెలంగాణనే టీపీసీసీ ప్రతిపాదించిందన్నారు. ఈనెల9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేపట్టడం ఆనందాన్నిచ్చిందన్నారు.

**నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

# సోనియా గాంధీ అధ్వానంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

**సోనియా గాంధీ జన్మదిన వేడుకలు**






నారాయణపేట, డిసెంబర్ 9,( నగర నిజం): సోనియాగాంధీ ఆధ్వర్యంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మరికల్ మండల అధ్యక్షులు బేలగొంది వీరన్న అన్నారు. సోమవారంనారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రము లోని స్థానిక ఇందిరా గాంధీ చౌరస్తాలో, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, నాలుగు కోట్ల తెలంగాణా ప్రజల, ఆకాంక్షను, కలను సాకారం చేసిన తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ గారి జన్మ దిన వేడుకలను,మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బేలగోంది వీరన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి, పండ్లను ప్రజలకు పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమములో మరికల్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్ , కుర్వా దండు రాములు,పాలెమోని రామకృష్ణ, గొల్ల రాజు, గోవర్ధన్, ఎం.రఘు, పేరి .రామకృష్ణ రెడ్డి, పి.రఘు,నాగరాజు, గోపాల్,శివ,కుర్మన్న, జె రవి, రఘుపతి రెడ్డి, టీంకు గౌడ్, సుదర్శన్ రెడ్డి, బొంత మొగిలయ్య ,తిర్మలయ్య, కుర్మయ్య, నాగప్ప,మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు, మహమ్మద్,అన్వర్, అల్లాబక్ష్, హనీఫ్,సద్దాం, జాకీర్ , ఖాజా, మైముద్,తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ నేతల ఆశలపై నీళ్లు చల్లిన గ్రేటర్ ప్రక్రియ

**గ్రామ పంచాయతీల విలీనం తో ప్రశ్నార్థకంగా మారిన నేతల భవితవ్యం**

**విలీన గ్రామపంచాయతీల రికార్డులు స్వాధీనం చేసుకున్న శంషాబాద్ మున్సిపల్ అధికారులు**

**పల్లకి మోతే తప్ప పదవుల యోగం లేదా అంటూ నేతల అసంతృప్తి రాగాలు**






రాజేంద్రనగర్, డిసెంబర్ 9(నగరనిజం ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ ప్రతిపాదనతో రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు మండలం లోని పలువురు రాజకీయ నేతల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల బరిలో దిగడం ద్వారా తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని కలలు కంటూ వచ్చిన రాజకీయ నేతల ఆశలపై గ్రేటర్ ప్రతిపాదన నీళ్ళు చల్లినట్లయింది. శంషాబాద్ మున్సిపాలిటీ తోపాటు మండలంలోని పలు గ్రామపంచాయతీలనుగ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేస్తే తమకు రాజకీయ నిరుద్యోగం తప్పదని వివిధ పార్టీలకు చెందిన నేతలు,కార్యకర్తలు కుమిలిపోతున్నారు. పల్లకీ మోతే తప్ప పదవుల యోగం లేదా అంటూ ద్వితీయ శ్రేణి నాయకులు అసంతృప్తరాగాలను ఆలపిస్తున్నారు."గ్రేటర్ హైదరాబాద్"....ఈ ప్రతిపాదన ఇప్పుడు శంషాబాద్ రాజకీయ నాయకుల ఉద్యోగాలను లాగేసుకున్నట్లయింది. శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు మండలం లోని చిన్న గోల్కొండ, రషీద్ గూడ, బహదూర్ గూడ, పెద్ద గోల్కొండ, హమీదుల్లా నగర్, పెద్ద గోల్కొండ, ఘాన్సిమియా గూడ గ్రామపంచాయతీలను శంషాబాద్ మున్సిపాలిటీలో విలీనం చేస్తూ ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. విలీనం చేసిన గ్రామ పంచాయతీల తో పాటు శంషాబాద్ మున్సిపాలిటీని సైతం గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న గ్రామపంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక నేతలు, మాజీ సర్పంచులు హైకోర్టును ఆశ్రయించారు. అయితే హైకోర్టు ప్రభుత్వం నిర్ణయానికి పచ్చ జెండా ఊపిన విషయం తెలిసిందే. దీంతో శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు మండలంలోని విలీన గ్రామపంచాయతీల పరిధిలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతల భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. శంషాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా, గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా పోటీ చేయాలని అధికార పార్టీతో పాటు అన్ని రాజకీయ పార్టీల నేతలు ఆశల పల్లకిలో ఊగుతూ వచ్చారు. అయితే మున్సిపాలిటీ తో పాటు మండలం లోని ఆయా గ్రామపంచాయతీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయాలని ప్రభుత్వం భావించడం ఇందుకు హైకోర్టు సైతం పచ్చజెండా ఊపడంతో నేతల గొంతులో పచ్చి వెలక్కాయ పడట్లయింది. గ్రామ పంచాయతీల విలీనంపై ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో విలీన ప్రక్రియకు అడుగులు పడ్డాయి. ఈ మేరకు ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన మొత్తం రికార్డులను శంషాబాద్ మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి తోడు హైకోర్టు సైతం ప్రభుత్వ నిర్ణయానికే గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఇక తమకు దారేది అంటూ నేతలు ఆందోళన చెందుతున్నారు.ఇంతకాలం తమ నేతలను అందలం ఎక్కించడానికి పల్లకీ మోయడమే తప్ప పదవుల యోగం దక్కలేదని ద్వితీయ శ్రేణి నాయకులు తెగ బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో రాబోయే ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని భావించిన నేతలకు గ్రేటర్ ప్రతిపాదన వారి ఆశలపై నీళ్లు చల్లినట్లు చేసింది. ఇప్పుడు మున్సిపాలిటీ తో పాటు తమ గ్రామపంచాయతీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేస్తే తమ రాజకీయ భవిష్యత్తు ఏమిటని నేతలు మదన పడుతున్నారు.ప్రభుత్వం శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు మండలం లోని ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న గ్రామపంచాయతీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేస్తే ఒకటి లేదా రెండు కార్పొరేటర్లు మాత్రమే ఏర్పాటు చేసేందుకు వీలుంటుంది. ఇదే జరిగితే రాజకీయ నాయకుల భవిష్యత్తు ప్రశ్నార్థకం కాక తప్పదు.




# జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా నియమితులైన లంకల గోవర్ధన్ సాగర్‌కి ఘనంగా సన్మానం



పాన్‌గల్ మండలంలోని మహమాదాపూర్ లో గ్రామ మాజీ సర్పంచ్ జయరాములు సాగర్ మాజీ ఎంపిటిసి భాస్కర్ రెడ్డి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు , సి ఆనంద్ మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించడం జరిగింది. పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమం లో మాజీ సర్పంచ్ జయరాములు ని మరియు ఎంపిటిసి భాస్కర్ రెడ్డి ని వార్డు సభ్యులను పాఠశాల ఉపాధ్యాయ బృందం వారు పాఠశాలకు అందించిన సహాయ సహకారాలను మరొకసారి గుర్తు చేస్తూ వారు ఎల్లప్పుడూ పాఠశాలకు విద్యార్థుల అభివృద్ధికి ఇదే రకమైన సహాయ సహకారాలు అందించాలని కోరుతూ వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాలకు అవసరమైన రెండు కంప్యూటర్లను గోవర్ధన్ సాగర్ గారు అందిస్తామని పాఠశాలలో గ్రౌండ్ సదునకు ఉపాధి హామీ ద్వారా చేపిస్తానని, విద్యార్థుల టూర్ కి ఆర్థికంగా సహకరిస్తానని హామీ ఇచ్చారుపాఠశాల తరపునుంచి విద్యార్థుల విజ్ఞాన విహారయాత్రకు మాజీ సర్పంచ్ లిజయరాములు గారు ఐదువేల రూపాయలను మరియు రైసును అందజేస్తానని, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి గారు పదివేల రూపాయలను ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను మంచిగా చదివి మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్యాంసుందర్ గౌడ్, రాజు, కళ్యాణ్, డీలర్ వెంకటయ్య, శివ, పాల్గొన్నారు.

# మక్తల్ మార్కెట్ యార్డ్ స్థల ఆక్రమణపై చర్యలేవి

**మాజీ ఎంపీటీసీ జి. బలరాం రెడ్డి**



నారాయణపేట, డిసెంబర్ 9, (నగర నిజం ):నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రోజురోజుకు ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ సంబంధిత మార్కెట్ యార్డ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని, దీంతో ఆక్రమణదారులు ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహారం కొనసాగుతుందని మాజీ ఎంపిటిసి జి.బలరాం రెడ్డి ఆరోపించారు. మక్తల్ మార్కెట్ యార్డులో ఓ వ్యాపారి మార్కెట్ యార్డ్ స్థలాన్ని ఆక్రమించి నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కెట్ యార్డ్ అభివృద్ధితో పాటు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గతంలో వ్యాపారులకు నామమాత్రపు రేటుతో ఒక్కొక్కరికి 400 గజాల చొప్పున స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం ఓ వ్యాపారి 400 గజాల స్థలానికి బదులుగా ముందు వైపు దాదాపు 12 ఫీట్ల స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాన్ని కొనసాగిస్తున్నాడని ఆయన అన్నారు. ఈ విషయమై మార్కెట్ యార్డ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయమై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మార్కెట్ యార్డులో కేటాయించిన దుకాణ సముదాయాలలో వ్యాపారులు తమ ఇష్టానుసారంగా ఇతర వ్యాపారాలను కొనసాగిస్తున్నారని, దీంతో రైతులు తమ పంటలను విక్రయించేందుకు ఇతర ప్రాంతాలకు తరలిస్తూ ఇబ్బందులు పడుతున్నారని ఆయన వాపోయారు.

# గ్రేటర్ వద్దు.... మున్సిపాలిటీలే ముద్దు - బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్

**శివారు గ్రామాల విలీనంతో రంగారెడ్డి జిల్లా ఉనికి ప్రశ్నార్థకంగా మారనుందని ఆందోళన**

**గ్రేటర్ లో విలీనం చేస్తే శంషాబాద్ పరిధిలో కార్పొరేటర్ స్థానాల సంఖ్యను పెంచాలని పరమేష్ గౌడ్ డిమాండ్**



రాజేంద్రనగర్, డిసెంబర్ 9(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు పలు గ్రామపంచాయతీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయాలని ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలని శంషాబాద్ బీజేపీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. శంషాబాద్ మున్సిపాలిటీ తోపాటు మండలం లోని పలు గ్రామపంచాయతీలను గ్రేటర్ లో విలీనం చేయడం వల్ల పన్నుల భారం తప్ప ప్రజలకు ఒరిగేదేమీ ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు మున్సిపాలిటీ తో పాటు గ్రామ పంచాయతీలను గ్రేటర్ లో విలీనం చేయక తప్పదని భావిస్తే శంషాబాద్ పరిధిలో కార్పొరేటర్ స్థానాలను పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ లో శివారు గ్రామాలను విలీనం చేయడం వల్ల ఇప్పటికే రంగారెడ్డి జిల్లా ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని పరమేష్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని ఆయా గ్రామపంచాయతీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం సరికాదన్నారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేస్తే ప్రజలపై పన్నుపోటు తప్పదని పరమేష్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలను గ్రేటర్ లో విలీనం చేయడం వల్ల సామాన్య జనానికి అన్ని రకాలుగా ఇబ్బందులు తప్పవని చెప్పారు.గ్రామపంచాయతీల వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్య ప్రజలకు మెరుగైన సేవలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఉన్న ఫలంగా శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు మండలం లోని పలు గ్రామపంచాయతీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయడం వల్ల స్థానిక రాజకీయ నాయకుల భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని కొండా పరమేష్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు మండలం లోని చిన్న గోల్కొండ, పెద్ద గోల్కొండ, బహుదూర్ గూడ, హమీదుల్లా నగర్, రషీద్ గూడ, ఘాన్సిమియా గూడ గ్రామ పంచాయతీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయాలనే ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించుకోవాలని పరమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**కార్పొరేటర్ స్థానాల సంఖ్యను పెంచాలి**

ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న గ్రామపంచాయతీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయాలని భావిస్తే శంషాబాద్ పరిధిలో కార్పొరేటర్ స్థానాల సంఖ్యను పెంచాలని కొండా పరమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. కనీసం 15 నుండి 20 వేల ఓటర్లకు ఒక కార్పొరేటర్ ఉండేలా కార్పొరేటర్ స్థానాల సంఖ్యను ఏర్పాటు చేయాలన్నారు. దీనివల్ల ప్రజలకు ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉంటారని పరమేష్ గౌడ్ అభిప్రాయపడ్డారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

10 మంగళవారం,డిసెంబర్,2024

# చలో హైదరాబాద్ సందర్భంగా మాజీ సర్పంచ్ లను అరెస్ట్ చేసి పోలీసులు

**పెండింగ్ బిల్లు చెల్లించాలంటూ మాజీ సర్పంచుల ధర్నా**





నారాయణపేట,డిసెంబర్ 9, (నగర నిజం ):రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ల విడుదల చేయాలని చెప్పి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టిన మాజీ తాజా సర్పంచులు. వారిని సోమవారం అరెస్ట్ చేసి బేగంబజార్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. పెండింగ్ బిల్స్ కోసం సర్పంచుల చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించగా ప అరెస్టు అయిన కోటకొండ మాజీలు సర్పంచ్ జయలక్ష్మి, ఉటకుంట తాండా మాజీ సర్పంచ్ వెంకట్ నాయక్, మాజీ బిజ్వార్ సర్పంచ్ వెంకట్ రెడ్డి , బొమ్మన్పడ్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు నారాయణపేట్ జిల్లా వివిధ గ్రామాల మాజీ సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఏఐసిసి అగ్రనేత సోనియా గాంధి జన్మదిన వేడుకలు

**అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**



అక్బర్ పేట భూంపల్లి మండలం , డిసెంబర్,9,(నగర నిజం): కేంద్రంలో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి, ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ 78వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం అయినా ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. శ్రీమతి సోనియా గాంధీ గారు తెలంగాణ రాష్ట్రాన్ని 16 వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్ తో రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే గత పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పులపాలు చేసిందని దుయ్యబట్టారు. నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ సంబరాలలో భాగంగా ఈరోజు సాయంత్రం తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమైన విషయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అక్కపల్లి బాల నర్సా గౌడ్, మండల ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, మండల ప్రధాన కార్యదర్శులు కోనపురం బాలు యాదవ్, చాట్లపల్లి బాల గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, మండల యువ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్, సిద్దిపేట జిల్లా మీడియా కో కన్వీనర్ షేర్ పల్లి తరుణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతారం ప్రతాప్, ఆరుట్ల శ్రీనివాస్ రెడ్డి, బాల్తే వెంకటేశం, పాతూరి శ్రీనివాస గౌడ్, షేర్ పల్లి స్వామి, భూంపల్లి భీం రావు, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, కూతురి చందు, వెలుపుల యాదగిరి ముదిరాజ్, కటికే రాజు, తుడుం స్వామి, ఎదురి బాలరాజు, తుడుం కాంతారావు, మారి దుబ్బరాజు, జీడిపల్లి రమేష్ పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**ధన్వాడలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు**





నారాయణపేట,డిసెంబర్ 9,( నగర నిజం): నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొని మక్తల్ కాంగ్రెస్ పార్టీ తరఫున సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సోనియా గాంధీ చలువతోనే డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై తొలి ప్రకటన వెలువడిందని , కేవలం సోనియా చొరవతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని నాయకులు గుర్తు చేశారు. రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ కి గుర్తుగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి ,కట్ట సురేష్ గుప్త, గణేష్ కుమార్, ఏ రవికుమార్ , చంద్రకాంత్ గౌడ్ , గోలపల్లి నారాయణ,కావలి రాజేందర్, వాకిటి భాస్కర్, కట్ట వెంకటేష్ నాగరాజ్ ,కావలి ఆంజనేయులు, చందాపూర్ వెంకట రాములు, ఓబులేష్, చెన్నయ్య గౌడ్, ఫయాజ్, కల్వరి గోవర్ధన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నారాయణ పేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో సోమవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ధన్వడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి నరహరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దన్వాడ మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు రాజు, ద న్వాడ టౌన్ అధ్యక్షులు జట్రం లక్ష్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడ మండల ఎంఈఓకు వినతి



నారాయణపేట,డిసెంబర్ 9, (నగర నిజం):తెలంగాణ మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో ఎంఈఓ గారికి వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న వంట కార్మికుల సమస్యల పట్ల అవస్థలు పడుతున్న కార్మిక సమస్యలు పట్టించుకునే నాథుడు లేదని ఏఐటిసి జిల్లా ఉపాధ్యక్షులుపి. వెంకటేష్అన్నారు. సోమవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల ఎంఈఓ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తాని ఎంఈఓ గారు చెప్పడంతో కార్యక్రమం ముగిసింది. కార్మికులు సువర్ణ అనురాధ ఎర్రమ్మ రాఘవేందర్ అంజమ్మ శివ లీల తదితరు పాల్గొన్నారు. కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని అదేవిధంగా పెరుగుతున్న నిత్యావసరకు ధరలు విపరీతంగా పెరుగుతున్నామని ఆయన గుర్తు చేశారు పెండింగ్ లో ఉన్న కోడిగుడ్ల గుడ్లు తక్షణమే ఆయన అన్నారు లేనివిడల రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ బిల్లులు వచ్చేంతవరకు అనేక దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఇట్టి విషయాన్ని ఎంఈఓ దృష్టికి తీసుకువెళ్లగా ఎంఈఓ గారు స్పందిస్తూ డివో మరియు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాలని హామీ ఇవ్వడం జరిగింది.

# గ్రూప్ 4 ఉద్యోగానికి ఎంపికైన కోయిల్ సాగర్ యువకుడు

**శాలువా,పూలమాలతో సన్మానించి అభినందనలు తెల్పిన చందుగౌడ్**
**గ్రామంలోని యువకులు మరిన్ని ఉద్యోగాలు సాధించాలి- యువ నాయకుడు చందుగౌడ్**



డిసెంబర్ 09,(నగరనిజం ప్రతినిధి)తెలంగాణ ప్రభుత్వం ఇటీవల గ్రూప్ 4 ఫలితాలను విడుదల చేసింది.ఈ ఫలితాల్లో మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ గ్రామనికి టి.చెన్నయ్య గ్రూప్ 4ఉద్యోగం సాధించాడు.ఈ సందర్భంగా కోయిల్ సాగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు చందు గౌడ్,చెన్నయ్య ను శాలువా,పూలమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రమ పట్టుదలతో ఉద్యోగం సాధించాలనే తపనతో,రాత్రి పగలు కష్టపడి,మంచి స్థాయిలో నిలబడాలనే ధృడ సంకల్పంతో అమ్మా,నాన్నకు మరియు గ్రామానికి పేరు సంపాదించాలనే పట్టుదలతో చదివి ఉద్యోగం సాధించడం జరిగిందని తెలియజేశారు. గ్రామంలోని యువకులు చెన్నయ్య ను ఆదర్శంగా తీసుకొని,మరిన్ని ఉద్యోగాలు సాధించాలని, యువకులకు ఎప్పుడు తన వంతు సహాయ,సకారాలు ఎల్లప్పుడు ఉంటాయని చందు గాడ్ తెలియజేశాడు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు పాశం రఘు యాదవ్,మోహన్ యాదవ్,యండి ఖాజ,వెంకటయ్య ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# -త్యాగానికి మరో పేరు సోనియా గాంధీ- రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్

**తెలంగాణ ప్రజల దశాబ్దాల కలను నెరవేర్చిన గొప్ప నాయకురాలని ప్రశంస**
**ఆరాంఘర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నేత ధనుంజయ్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు**
**వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జెల్లపల్లి నరేందర్**





రాజేంద్రనగర్, డిసెంబర్ 9(నగరనిజం ప్రతినిధి):కాంగ్రెస్ అధినేత్రి, యూపీఏ మాజీ చైర్ పర్సన్ సోనియా గాంధీ త్యాగానికి మరో పేరు అని పీసీసీ ఎస్సీ ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్ పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చిన సోనియా గాంధీ తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమని కూడా నరేందర్ వ్యాఖ్యానించారు. సోమవారం నాడు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ పరిధిలోని ఆరాంఘర్ చౌరస్తా వద్ద మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనుంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో నరేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ శ్రేణుల సంబరాల మధ్యన నరేందర్ కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్.... 60 ఏళ్ల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చిన సోనియా గాంధీ చరిత్ర పుటల్లో నిలిచిపోతారని చెప్పారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన సోనియా గాంధీ తెలంగాణ ప్రజల పాలిట దేవత అని ఆయన కొనియాడారు. త్యాగానికి మరో పేరుగా నిలిచిన సోనియాగాంధీ...ప్రధాని పదవిని సైతం తృణప్రాయంగా వదులుకున్న గొప్ప నాయకురాలు అని నరేందర్ ప్రశంసించారు. అంతేకాకుండా మల్లికార్జున ఖర్గే వంటి ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన నేతను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా చేసిన ఘనత కూడా సోనియాగాంధీకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. దేవుడి ఆశీస్సులతో సోనియాగాంధీ నిండు నూరేళ్లు వర్ధిల్లాలని నరేందర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు అందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ధనుంజయ్ తో పాటు కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ,8 వ వార్డ్లలలోని తడి చెత్త పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం

**మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి గుప్తా**
**మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్ ,9, (నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని7వ మరియు 8వ వార్డులలో తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తా అధ్యక్షతన ఇట్టి కార్యక్రమాన్ని కమీషనర్ గోల్కొండ నర్సయ్య గారి ఆధ్వర్యంలో స్థానిక వైస్ చైర్మన్ జక్కి యోద్దీన్, కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్ తో కలిసి చెత్త సేకరణలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ తడి చెత్త, పొడి చెత్త మరియు హానికరమైన చెత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు .అలాగే ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త మరియు హానికరమైన చెత్త వాళ్ళ కలిగి ప్రయోజనాలను గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చైర్మన్, కమీషనర్ లు తెలియజేసారు. పరిశుభ్రత కోసం ప్రతి వారానికి రెండు గంటల పాటు శ్రమ దానం చేయాలని తడి పొడి చెత్తను వేరు చేసి ప్రతి రోజు వచ్చే మున్సిపల్ స్వచ్ఛ వాహనానికి అందించాలని తెలిపారు. తడి పొడి, హానికర చెత్త సేకరణ కార్యక్రమంలో భాగస్వాములై స్వచ్ఛ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కీ కృషి చేయాలని అన్నారు. అలాగే చెత్తను రోడ్డు మీద కానీ మురికి కాలువలో, వార్డ్ లలో ఖాళీ ప్రదేశాలలో కానీ వేయరాదని అలా వేసిన వారిని గుర్తించి వారికి జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీనీ ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిదడానికి కృషి చేయాలని అన్నారు.అలాగే తడి చెత్త, పొడి చెత్త మరియు హానికరమైన చెత్తను వేరు చేసిన వారిని చైర్మన్ ఎన్ సి రాజమౌళి గుప్తా,కమీషనర్ గోల్కొండ నర్సయ్య కు శాలువాతో సన్మానిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రోజు కూడా ఇలాగే కొనసాగించాలి వారికీ తెలిపారు. అలాగే రోజు ఒక వార్డ్ లో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పై కూడా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వాటిలో కూడా ప్లాస్టిక్ కానీ, డైపర్లను గాని ఇతర వస్తువులను వేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జక్కి యోద్దీన్, కౌన్సిలర్ శ్రీనివాస్, వార్డ్ అధ్యక్షులు, వార్డ్ ప్రజలు, ఆర్ పి లు, మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఇంటర్మీడియట్ విద్యా శాఖ నూతన కమీషనర్ శ్రీ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమం






గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్, 9,(నగర నిజం): ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మార్చి నెల నుంచి ప్రారంభం కానున్న వార్షిక పరీక్షల నేపథ్యంలో ఉత్తమ ఫలితాలను సాధించడం కోసం సోమవారం స్థానిక బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వార్షిక పరీక్షల కోసం విద్యార్థులను సమాయత్తం చేస్తున్నామని, అందుకు తల్లిదండ్రుల సహకారం చాలా అవసరమని, అప్పుడే ఉత్తమ ఫలితాలను సాధిస్తామని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మొన్న వెలువడిన జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో జువాలజీ లెక్చరర్ ఉద్యోగం సాధించిన బీసీ హాస్టల్ వార్డెన్ దేవిదాస్ ను శాలువా తో సన్మానించారు .ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీమతి వెంకటరమణ, శ్రీమతి జ్యోతి, శ్రీ అష్రఫ్, మల్లేశం,ఉపేంద్రం,నర్సింలు,లవకుమార్, హాస్టల్ వార్డెన్ దేవిదాస్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి గుప్తా



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్, 9,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని ఈరోజు కొత్త గోవర్ధన్ భార్య కొత్త నిర్మల అనారోగ్యంతో బాధపడుతూ ఉదయం మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి గుప్తా వారి కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారు వెంట ఆర్యవైశ్య నాయకులు సత్యనారాయణ, రామచంద్రం, బుక్క రమేష్, గోలి సంతోష్, రాధా కృష్ణ, అయితే సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి**
**గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**
**గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్**








గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్ , 9,(నగర నిజం): తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిన తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ అని, సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణంలో తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గజ్వేల్ 6వ వార్డ్ లో కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు ఏర్పాటుచేసిన సిమెంట్ బెంజిలను ప్రారంభించి కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం గజ్వేల్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో హమాలీలకు దుస్తులను పంపిణీ చేశారు. ఇంద్ర పార్క్ చౌరస్తా వద్ద ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి సోనియా గాంధీ గారి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .అనంతరం కోలాభిరామ్ గార్డెన్ లో గజ్వేల్ మండల పరిధిలోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన యువజన కాంగ్రెస్ కమిటీ సభ్యులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్ష అయిన తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ ఇచ్చారన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. స్వార్థ రాజకీయాలతో గడీల పాలన కొనసాగించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను దోచుకుందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి దివాలా తీయించి నిందలు కాంగ్రెస్ ప్రభుత్వం పై వేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ కట్టు,బొట్టును, సాంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా, పాడిపంటల పచ్చదనాన్ని వివరిస్తున్నట్టుగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి రూపొందింప చేశారన్నారు. ప్రజలందరికీ అంగీకారమైన తెలంగాణ తల్లి విగ్రహం నచ్చడం లేదని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ప్రజా రైతు సంక్షేమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసిన ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో త్వరలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసి మంజూరు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పూర్తి నిజాయితీగా కమిటీ సభ్యులు లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి , హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ భూమిరెడ్డి ,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షా రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు సర్వర్ పాషా వివిధ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గజ్వేల్ నియోజకవర్గం,జిల్లా కమిటీ నియోజకవర్గ కమిటీ కార్యవర్గం పాల్గొన్నారు.

# దేవరకద్రలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**60 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర కోరికను నెరవేర్చిన గొప్ప నాయకురాలు**
**కేక్ కట్ చేసి,ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణి కాంగ్రెస్ నాయకులు**



డిసెంబర్ 09,(నగరనిజం ప్రతినిధి)కాంగ్రెస్ అధినేత్రి,యూపీఏ మాజీ చైర్ పర్సన్ సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు. అనంతరం నాయకులు మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చిన సోనియా గాంధీ చరిత్ర పుటల్లో నిలిచిపోతారని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన సోనియా గాంధీ తెలంగాణ ప్రజల పాలిట దేవత అని ఆయన కొనియాడారు. త్యాగానికి మరో పేరుగా నిలిచిన సోనియాగాంధీ,ప్రధాని పదవిని సైతం తృణప్రాయంగా వదులుకున్న గొప్ప నాయకురాలు అని ప్రశంసించారు. అంతేకాకుండా మల్లికార్జున ఖర్గే వంటి ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన నేతను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా చేసిన ఘనత కూడా సోనియాగాంధీకే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజల్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు పారుక్ అలీ,సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి,కోన రాజశేఖర్,గౌని రాము,నర్సింమ్మ,చంద్రమౌళి,రాంబాబు,గద్దెగూడెం పూర్ణిత మరియు మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలు

**టీపీసీసీ అధికార ప్రతినిధి శ్రీ బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్ , 9,(నగరనిజం): తెలంగాణ రాష్ట్ర ప్రదాత రాజ్యసభ సభ్యురాలుమాజీ ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ గారి 78 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు గజ్వేల్ పట్టణ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు నిర్వహించారు. అనంతరం గజ్వేల్ లో ని మానసిక వికలాంగుల హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ సోనియా గాంధీ తెలంగాణ ఉద్యమం లో ఎంతో మంది విద్యార్థులు అమరులు ఆత్మ బలిదానం అవుతున్నారని గ్రహించి, ఆంధ్రప్రదేశ్ లో పార్టీ కి నష్టం వాటిల్లుతుందని, పార్టీ మనుగడ కొల్పుతుంది అని తెలిసప్పటికి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన మహానేత అని కొనియాడారు,అలాంటి మహా తల్లి జన్మదినం సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, అడ్వకేట్ గోపాల్ రావు, సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్,గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు మొనగారిరాజు , ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, ప్రజ్ఞాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మైనార్టీ నాయకులు ఇగ్బాల్, సేవాలాల్ అధ్యక్షులు సయ్యద్ బాబా, యువజన నాయకులు ప్రశాంత్ గుప్తా, మైనార్టీ అధ్యక్షులు జానీ, సమీర్, మాజీ సర్పంచ్ నహిమొద్దీన్, శ్రీనివాస్ గౌడ్ గౌడ్, రవీందర్ గౌడ్ ,భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కొండపాక మండలం వెలికట్ట ఎక్స్ రోడ్ వద్ద సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలు

**కొండపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు వాసరి లింగారావు ఆధ్వర్యంలో**



కొండపాక మండలం, డిసెంబర్ ,9,(నగర నిజం): మాజీ ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ 78వ జన్మదిన సందర్భంగా వెలికట్ట ఎక్స్ రోడ్డు వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు, నిరుద్యోగులు , ఉద్యోగులు, సకలజనుల పోరాటాల మూలంగా,ప్రొఫెసర్ జయశంకార్ సార్,మలిదశ ఉద్యమంలో శ్రీకాంత చారి లాంటి వారు తెలంగాణ కోసం మరణించడం ద్వారా, తెలంగాణ ఉద్యమకారుల బలిదానాలకు చూసి చెల్లించిన,శ్రీమతి సోనియాగాంధీ గారు పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టం జరిగింది. ఆ బిల్లును ప్రతిపక్షాలు కొంత మంది వ్యతిరేకించిన మోజువాని ఓటు ద్వారా పార్లమెంటు లోబిల్లు ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించినటువంటి తెలంగాణ ప్రదాత సోనియ గాంధీ 78వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలోమాజీ ఎంపీపీ అనసూయ కనకరాములు, కొండపాక మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేష్, గజవెల్లి సుదర్శన్, కాంగ్రెస్ మహిల అధ్యక్షులు సుశీల, పార్టీ ఎస్సిసి అధ్యక్షులు మల్లికార్జున్, మాజీ యూత్ ప్రెసిడెంట్ బట్టపరశురాములు,యూత్ ప్రెసిడెంట్ బాబు గారు,సొసైటీ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు,మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్,యూత్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాస్ గారు, సోషల్ మీడియా ఇన్చార్జిచిరంజీవి ,, గ్రామ అధ్యక్షులు పెరుగు తిరుపతి, తాళ్లపల్లి అంజయ్య ,మంద కొమురయ్య గ,మద్దూరి శ్రీనివాస్ ,పంజా అఖిల్,కరుణాకర్,బంధరం వెంకటేశం,,ఉప్ప సర్పంచ్ రమేష్ ,సిద్దులు,కనకయ్య, మల్లయ్య, పర్శరాములు,గంగాధార్, మల్లేశం, నరేశ్,చుక్క యాదయ్య, రాజు, తిరుపతి రెడ్డి, నర్సింలు,రమేష్, మహేష్, సంజు,కనకరావు, శ్రీనివాస్,వివిధ గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# నేడు ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ సమావేశం

**స్పెషల్ ఆఫీసర్స్,గ్రామపంచాయతీ మరియు సంబంధిత అధికారులు హాజరు కావాలి-ఎంపీడీఓ**



డిసెంబర్ 09,(నగరనిజం ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల ప్రజా పరిషత్ నందు మంగళవారం రోజు మాహత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ 13వ రౌండ్ ప్రజావేదిక సమావేశం నిర్వహించబడుతుందని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సమావేశంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనుల గురించి 1ఏప్రిల్ 2023 నుండి 31మార్చ్ 2024 వరకు కాలానికి సంబంధించి 13వ రౌండ్ తనిఖీ మండలంలోని అన్ని గ్రామాలలో 01 డిసెంబర్ 2024 నుండి 09డిసెంబర్ 2024 జరిగినది. ఈ సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశం మండల పరిషత్ లో మంగళవారం జరుగును.కావున స్పెషల్ ఆఫీసర్స్ గ్రామపంచాయతీ మరియు సంబంధిత అధికారులు హాజరుకావాలని ఎంపీడీవో మీడియా ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు.

# ప్రియతమ నాయకురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు

**6 వ వార్డు నక్క రాములు గౌడ్ గజ్వేల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్, 9 ,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డ్ లో నిర్వహించిన సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం లో సిమెంట్ బెంచీలు డొనేషన్ గా ఇచ్చినారు.మా ప్రియతమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి చేతుల మీదుగా సిమెంట్ బెంచీలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ ,గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ రేగొండ , మదీనా మజీద్ అధ్యక్షులు మతిన్ ,కోషన్స్ సభ్యులు గంగిశెట్టి రాజు , ఏఎంసి డైరెక్టర్లు వాహిద్ ఖాన్, కృష్ణ ,జోగిని లక్ష్మణ్, మహంకాళి చంద్రం సీనియర్ నాయకులు అజ్గర్ ,మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్ ,రామచంద్ర చారి, గాడిపల్లి శ్రీనివాస్ , మన్నే అరుణ్ ,పూజారి శ్రవణ్ ,భాగముల మల్లేశం ,మహేష్ చారి రాజయ్య ,బాబు, యాదగిరి ,వంక నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

10 మంగళవారం,డిసెంబర్,2024

# ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**




హైదరాబాద్ డిసెంబర్ 9 (నగరనిజంన్యూస్): ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉందని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంఎల్ఏ జగ్గారెడ్డి తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన కెసిఆర్ కోట్ల కొద్దీ రూపాయలు అప్పు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దశలవారీగా అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, వారి దొంగ మాటలను ప్రజలు నమ్మొద్దని అన్నారు.

# ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు బీజేపీ అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్య



అమరావతి డిసెంబర్ 9 (నగరనిజం న్యూస్ ) రాజ్యసభకు జరిగే ఉప ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్, ఒడిశా, హర్యానా నుంచి పోటీ చేయనున్న బీజేపీ అభ్యర్థులను సోమవారం బీజేపీ ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ నుంచి ఆర్.కృష్ణయ్య, ఒడిశా నుంచి సుజీత్‌కుమార్, హర్యానా నుంచి రేఖాశర్మ బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం రాజ్యసభకు ఉప ఎన్నికలు డిసెంబర్ 20 న నిర్వహిస్తారు. అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా , పశ్చిమబెంగాల్, హర్యానా నుంచి ఆరుగురు సభ్యులను రాజ్యసభకు ఎంపిక చేయాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్‌నుంచి 3 సీట్లు, ఒడిశా, పశ్చిమబెంగాల్, హర్యానా నుంచి ఒక్కో సీటు ఖాళీగా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ నుంచి ముగ్గురు ఎంపీలను రాజ్యసభకు పంపాల్సి ఉంది. వైఎస్ఆర్ సిపికి చెందిన ఎంపీలు ముగ్గురు రాజీనామా చేయడంతో ఆ మూడు స్థానాలకు ఎన్నిక అనివార్యమైంది. ఈ మూడు స్థానాలను టిడిపి గెలుచుకుంటుందని భావిస్తున్నారు. ఒడిశాలో బిజు జనతాదళ్ (బీజేడీ) ఎంపీ సుజీత్‌కుమార్ రాజ్యసభకు రాజీనామా చేశారు. బీజేపీ ఈ సీటును గెలుచుకునే అవకాశం ఉంది. పశ్చిమబెంగాల్ లో అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన జవహర్ సర్కార్ రాజ్యసభ పదవికి రాజీనామా చేశారు. ఉప ఎన్నికలో ఈ సీటును టీఎంసీ సునాయాసంగా గెలుచుకుంటుందని చెబుతున్నారు. హర్యానాలో అధికార బీజేపీకి చెందిన కృష్ణలాల్ పన్వర్ రాజ్యసభ సీటుకు రాజీనామా చేశారు. ఈ సీటును బీజేపీ తిరిగి నిలబెట్టుకోనున్నది.

# కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన శుభాకాంక్షలు





**కూకట్పల్లి డిసెంబర్ 09,(నగర నిజం ప్రతినిధి నగేష్) : తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ 78వ జన్మదినం పురస్కరించుకొని కూకట్పల్లి నియోజకవర్గం, బాలాజీనగర్, మూసాపేట్, ఓల్డ్ బోయినపల్లి తదితర డివిజన్ల లో రాష్ట్ర ఆర్య వైశ్య సంఘం చైర్పర్సన్ కాల్వా సుజాత, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ , జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మైనంపల్లి హన్మంత్ రావు తో పాల్గొని కేక్ కట్ చేసి, విద్యార్థులకు పుస్తకాల పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర రావు (జివిఆర్) తదితరులు పాల్గొన్నారు.**

# కుకునూరుపల్లి పిహెచ్‌సిడిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్‌కు వినతి పత్రం అందజేసిన కార్యక్రమం

**కుకునూరు పల్లి బిజెపి మండల శాఖ అధ్యక్షులు అనుమల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో**



కుకునూరు పల్లి మండలం, డిసెంబర్ , 9,(నగర నిజం): మండల కేంద్రంలోని పి హెచ్ సి రోజురోజుకు వైద్య సేవలు దిగజారిపోతున్నా యని డిఎంహెచ్వో పల్వాన్ కుమార్ ను. ఈ రోజు ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేసిన కుకునూరు పల్లి బిజెపి మండల శాఖ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జాతీయ స్థాయిలో అవార్డు నందుకొని జిల్లాలోనే వైద్యశాలలో మొదటి స్థానంలో నిలిచిన కుకునూరుపల్లి పిహెచ్ సి ప్రస్తుతం వైద్య సేవలలో దిగజారిపోయిందని, పిహెచ్ సి వైద్యురాలు డాక్టర్ పర్వీన్ ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, పేషెంట్లు తక్కువగా వచ్చిన ఎక్కువగా వస్తున్నట్లు తప్పుడుగా రిజిస్ట్రార్ లో నమోదు చేస్తూ 80 నుంచి 90 వరకు చూపిస్తున్నారని, డాక్టర్ సమయపాలన పాటించడం లేదని, డెలివరీ కేసులు ఆసుపత్రిలో చేయడం లేదని, సిబ్బంది పట్ల నిర్లక్ష్యంగా వహిస్తూ చీటికిమాటికి ఇబ్బంది పెడుతుందని, కంటిజెంట్ వర్కర్ కి ఇచ్చిన విలువ సిబ్బందికి ఇవ్వడం లేదని, ఇటి విషయాలపై ఎంక్వయిరీ చేసి ఆమెపై చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓ పల్వాన్ కుమార్ ను కోరడం జరిగింది. అదే విదంగా కుకునూరుపల్లి పిహెచ్ సి కి అంబులెన్స్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలపడం జరిగింది. కుకునూరు పల్లి పిహెచ్ సి కి ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్స్ పోస్టులు మరియు వాచ్ మెన్, పోస్ట్ లు భర్తీ చేయాలని కోరాము. ఈ కార్యక్రమంలో బిజెపి కుకునూరుపల్లి మండల శాఖ అధ్యక్షులు అనుమల సంపత్ రెడ్డి , మరియు మండల ప్రధాన కార్యదర్శి సదానంద్ గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు గుర్రాల స్వామి, మండల నాయకులు ప్రేమ్ కుమార్ రెడ్డి,కోకొండ రాజు చారీ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీల ముద్దుబిడ్డ ఆర్.కృష్ణయ్య ఏపీ బీజేపీ రాజ్యసభ సభ్యులుగ ఎన్నికైన సందర్భంగా

**సిద్దిపేట జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు కొమ్ము ఉమేష్ యాదవ్**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్, 9,(నగర నిజం): బీసీల ముద్దుబిడ్డ ఆర్ కృష్ణయ్య ఏపీ బీజేపీ రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా హైదరాబాదులోని బీసీ సంఘం పార్టీ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన సిద్దిపేట జిల్లా బిసి సంఘం ఉపాధ్యక్షులు ఉమేష్ యాదవ్. అనంతరం వారితో మాట్లాడుతూ బీసీ సంఘం లో ఉండే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు పనిచేసి సమాజంలో ఉండే బీసీ సంఘం యొక్క నాయకులకు ప్రాధాన్యత కొరకు కృషి చేయాలని కోరడం జరిగింది. అంతేకాకుండా రాబోయే ఎలక్షన్లలో బీసీలకు ఎక్కువ శాతం రిజర్వేషన్ వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు.

# ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని ప్రాంభించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



మేడిపల్లి,డిసెంబర్09(నగరనిజం):పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లిలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. ఈమేరకుసోమవారంపోచారంమున్సిపల్ పరిధిలోని నారపల్లిలో అంచనా వ్యయం సాధారణ నిధులు 32 లక్షలు,15వ ఆర్థిక సంఘం నిధులు15 లక్షలు మొత్తము అంచనావ్యయం 47లక్షలతో నిర్మించిన ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్నిప్రారంభించారు. ఈకార్యక్రమంలో కమిషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్ గొంగళ్లమహేష్,నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్, ఆకిటీ బాల్ రెడ్డి,సామలబుచ్చిరెడ్డి,శానిటరీ ఇన్స్పెక్టర్ వాణి,వెటర్నరీ డాక్టర్ సుష్మా,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరులో ఘనంగా మాజీ ప్రధాని సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 9 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని జ్యోతిరావు పూలే దగ్గర కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాన సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా కేక్‌లు కట్‌చేసి ఒకరికొకరు తినిపించుకొని సోనియాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్తయ్య,షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కర్రోళ్ల సురేందర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ జగన్,ఇందూరి శ్రీనివాస్,కమ్మరి జనార్దన్ చారి,విజయ్ పాల్ రెడ్డి, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,పీర్ల గూడెం మహేష్ గౌడ్, చిల్కామర్రి నరసింహ,జనిగ శివ,చింత సాయి తేజేశ్వర్, అంజి నాయక్,పాశం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరు కేటుగాళ్ల అరెస్ట్

**నిందితులు హరీష్ గౌడ్, రాంప్రసాద్ ను వలపన్ని అరెస్టు చేసిన నార్సింగి పోలీసులు**

**నిర్మాణంలో ఉన్న భవనం యజమానులను బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కంత్రి గాళ్లు**









రాజేంద్రనగర్, డిసెంబర్ 9(నగరనిజం ప్రతినిధి):నిర్మాణంలో ఉన్న భవన యజమానులను బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరు కంత్రీగాళ్ళ ఆట కట్టించారు నార్సింగి పోలీసులు. నిందితులు హరీష్ గౌడ్, రాంప్రసాద్ చేతులకు బేడీలు వేసిన పోలీసులు.... వారిని శ్రీకృష్ణ జన్మస్థానానికి తరలించారు. నార్సింగి సీఐ హరి కిషన్ రెడ్డి కథనం ప్రకారం ఈ గంటలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధి గండిపేట మండల పరిధిలోని గంధంగూడ గ్రామానికి చెందిన నల్లగొప్పుల హరీష్ గౌడ్(32), హైదర్ షా కోట్ పరిధి లోనిశ్రీరామ్ కాలనీకి చెందిన కొండు రాంప్రసాద్(52) అనే ఇద్దరు మంచి స్నేహితులు.జల్సాలకు అలవాటు పడ్డ వీరు ఈజీ మనీ కోసం అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ మేరకు హైదర్ షా కోట్ పరిధిలో భారీ భవనాలు నిర్మిస్తున్న వారిని టార్గెట్ చేసుకొని బెదిరింపులకు దిగుతూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. అయితే హైదర్ షాకోట్ పరిధిలో చేపట్టిన ఓ ఫంక్షన్ హాల్ యజమానిని బెదిరించి డబ్బు డబ్బులు డిమాండ్ చేశారు.డబ్బులు ఇవ్వకపోతే ఫంక్షన్ హాల్ ను కూల్చివేయిస్తామని బెదిరింపులకు దిగారు. అయితే ఫంక్షన్ హాల్ యజమాని వీరి డిమాండ్ కు అంగీకరించకపోవడంతో రంగంలోకి దిగిన కేటుగాళ్లు హరీష్ గౌడ్, రాంప్రసాద్....దౌర్జన్యంగా నిర్మాణంలో ఉన్న ఫంక్షన్ హాల్ ను కూల్చివేశారు. దీంతో బాధితురాలు పాకు అహల్యా సింగ్ నార్సింగి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు... ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి నిందితుల ఆట కట్టించారు.కాంటెస్టెడ్ ఎమ్మెల్యేగా చలామణి అవుతూ హరీష్ గౌడ్ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఈ మేరకు నిందితులపై 1783/2024, యు/ఎస్ 308(5), 324 (4), 329(4) ఆర్/డబ్ల్యూ 61(2) బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ హరికిషన్ రెడ్డి వెల్లడించారు.

## తాలూకా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుండాల అనిల్ కుమార్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్ చారి, సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





**షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 9 నగర నిజం నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదాత శ్రీమతి సోనియా గాంధీ గారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మరియు కొత్తగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేగుర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంకాల శ్రీశైలం, బుగ్గ శ్రావణ్, గుండాల సాంములైయ్య, గుండాల వేణుగోపాల్, చిర్ర నరసింహ, నీరాటి రవీందర్, మంగలి మహేష్, బల్జ కార్తీక్, బియ్యని భాస్కర్ గౌడ్, పాల్గొన్నారు.**

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
**RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE**

# ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్.బక్కి వెంకటయ్యను కలిసిన మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు



(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) నవంబర్ 09. హైదరాబాద్- తెలంగాణ రాష్ట్రం తమరితో మనవి చేయునది ఏమనగా తేది: 09.02.2021 నాడు కమీషనర్ గారికి ఆశ్రయించినాము అందుకు తేది: 19.02.2024 నాడు మెదక్ పట్టణ మున్సిపల్ కమిషనర్ గారికి మరియు జిల్లా కలెక్టర్ గారికి నోటీస్ నెం. టియస్.సి/యస్3/000940/యండికే-జి /2021 జారీ చేయడం జరిగింది. దాని ఆదారంగా తేది: 24.05.2021 నాడు మున్సిపల్ కమీషనర్ గారు తమరికి షాపులను త్వరలో టెండరు వేస్తామని, అక్రమనలకు గురైన యస్.సి,రిజిర్వేషన్ దుకాణాలను తొలగిస్తామని, నోటిఫికేషన్ టెండర్లు వేస్తామని ఫైనల్ నోటీసు ఇవ్వడం జరిగింది. కాని ఇట్టి దుకాణాలను ఇతరు నిరుద్యోగులకు కేటాయించడం లేదు. అందుకు తేది: 13.08.2024 నాడు మరొక మారు తమరి కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. కాని ఇప్పటి వరకు మెదక్ పట్టణ మున్సిపల్ కమిషనర్ గారికిగాని, తేది: 28.09.2024 మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో యస్.సి.యస్.టీ, మానిటరింగ్ సమావేశంలో యస్.సి,యస్.టి, చైర్మెన్ గారికి మరోకమారు ఇట్టి విషయమై ఫిర్యాదు చేయడం జరిగింది. కాని నేటి వరకు మెదక్ పట్టణ మున్సిపల్ కమిషనర్ గారుగాని, మెదక్ జిల్లా కలెక్టర్ గారుగాని ఏలాంటి చర్యలు తీసుకొనక నలభైఏడు సంవత్సరాలుగా బినామి వ్యాపారవేత్తలు ఒక వర్గమే అనుభవిస్తున్నారు, ఇతర నిరుధ్యోగులకు ఏలాంటి ఉపాది లేకుండ పొట్టగొడుతున్నారు. మెదక్ జిల్లా కలెక్టర్ గారికిగాని ఏలాంటి నోటీసులుగాని, ఆదేశాలుగాని జారీచేయకుండ కేసు పెండింగులో ఉన్నది. మెదక్ జిల్లా, మెదక్ పట్టణంలో మున్సిపలిటి దుకాణాలు గతంలో కేటాయించిన వారికి అగ్రిమెంట్ ముగిసినందున రెండవ సారి రీ-టెండర్ వేయాల్సి ఉంది. మున్సిపల్ నూతన కమీషనర్ గారు టెండర్ నోటిఫికేషన్ జారీ చేయకుండ లో నిర్లక్ష్యంగా జాప్యం చేస్తున్నటువంటి కింది స్థాయి అధికారులపై చర్యలు తీసుకోవాలని. ఫిర్యాదు పది సంవత్సరాల నుంచి ఇస్తూనే ఉన్నామని. మరొకసారి గుర్తు చేస్తున్నాం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే కారకులపై చర్యలు తీసుకోవాలని కోరారు.యస్.సి,యస్.టి,బిసి, నిరుద్యోగుల ఉపాది కొరకై వ్యాపారం చేసుకొనుటకు కాంప్లెక్స్ దుకాణాలను కేటాయించగ 1976 -84 సం. లో ఐ పాసి లో కేటాయించారు. తిరిగి రి-టెండర్ ఆక్షన్ 2012 పెట్టాల్సి ఉంది. కాని పెట్టక పోవడం వల్ల యస్.సి,యస్.టి,బిసి, బాదితులు గత 2012 నుండి మెదక్ జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమీషనర్ జానకిరామ్ సాగర్ గార్లకు పలు మార్లు అర్జీలు, ఫిర్యాదు చేయగ సరైన సమాదానం చెప్పకుండ విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. ఎస్సీ నిరుద్యోగులను పట్టించుకోవడం లేదు. కావున నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మెదక్ ఆర్.ఐ. సంబంధించిన గార్లపై మున్సిపల్ కమీషనర్ గారు వీరిపై చర్యలు తీసుకొనగలరని కోరుతున్నాము.కావున మా యొక్క నాలుగవ ఫిర్యాదుపై తగు చర్యలు తీసుకొని మెదక్ పట్టణ మున్సిపల్ కమిషనర్ గారికి మరియు మెదక్ జిల్లా కలెక్టర్ గారికి తగు చర్యలు తీసుకొనుటలు గట్టి ఆదేశాలు జారిచేగలరు.మెదక్ మున్సిపాలిటి పరిధిలోని ఐడియస్ఎమ్టి పథకం క్రింద రాందాస్ చౌరస్తా మరియు పరిసరాలలో నిర్మించిన షెటర్ల నుండి రిజర్వేషన్ ప్రాతిపాధికన నిరుద్యోగులైన యస్.సి.యస్.టి. యువతి, యువకులు వ్యాపారం చేసుకొని జీవనోపాధి పొందుటకు ప్రభుత్వం కేటాయించిన "15" దుకాణాలు షాపు నెం. 10,02,16, 20, 22, 27, 34, 41, 47, 58, 21, 22 3 లతో గల ఎస్సీ నిరుద్యోగుల వ్యాపార నిమిత్తం కొరకు యస్.సి.రిజర్వేషన్ దుకాణాలను మెదక్ కు చెందిన వ్యాపారి ఓసి వైశ్యలు కులానికి చెందిన యాచం బచ్చయ్య అనే వ్యక్తి వ్యాపార వేత ఆక్రమించి అనుభవిస్తున్నారు మరియు ఇతర దుకాణాల అక్రమ దారుల బినామీ మీక్తులపై కఠినంగా వ్యవహరించాలి అన్నారు దుకాణాలను తిరిగి సాధనాపరుచుకొని నిరుద్యోగులకు అప్పగించాలని కమిషనర్ గారిని ఎమ్మార్పీఎస్ నాయకులు బాలరాజు రవి సంజీవులు ఎల్ హెచ్ పి ఎస్ గోపాల్ నాయక్ రఘు ప్రభాకర్ ప్రవీణ్ లక్ష్మణ్ కృష్ణ యాదగిరి.కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది చట్టపరమైన నిబంధనలకు విరుద్ధంగా పొంది అనుభవిస్తున్నారు.అంతేకాకుండ మున్సిపల్ చట్టం ప్రకారం మరియు జి.ఓ. 2011 అగ్రిమెంట్ 25-30 జి.ఓ.నం. 2015 ప్రకారం చేసుకున్న ఒప్పంద గడువు ముగిసినప్పటికి చట్ట విరుద్ధంగా గత "47 సంవత్సరాల తమ రిజర్వేషన్ల దుకాణాలను అడ్డగోలుగా యాచం బచ్చయ్య ఆక్రమించారు. అని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కలెక్టర్ యంత్రాంగం దుకాణాలను తక్షణమే సాధనపరచుకోకపోతే ఎస్సీ నిరుద్యోగవిద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో. పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సంజీవులు మాదిగ హావేళ్ళి ఘణపూర్ మండల అధ్యక్షులు, మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సోషల్ కిరణ్ ఆర్గనైజర్, స్వచ్ఛా భారత్ స్వచ్ఛంద సేవా సమితినరేందర్ప్రభాకర్జికృష్ణ అస్తార్ గల్ల బాలరాజ్ ప్రవీణ్ , మెదక్ యం.రవిపట్టణము, యాదగిరి

# సోనియా గాంధీ, ప్రొ. కోదండరాం చిత్రపటాలకు పాలాభిషేకం

**-తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా యూత్ కన్వినర్ భట్టు రాజేందర్ ఆధ్వర్యంలో**



ఖమ్మం ( నగర నిజం ప్రతినిది)తెలంగాణ రాష్ట్రం ఇచ్చినా తల్లి సోనియాగాంధీ కి తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాడిన ప్రో.కోదండరాం సార్ చిత్రపటాలకు తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా యూత్ కన్వీనర్ భట్టు రాజేందర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి తెలంగాణ రాష్ట్రం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టిన ప్రొఫెసర్ కోదండరాం సార్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని సోనీయ గాంధీ జన్మదిన సందర్భంగా నందిగామ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హాస్పటల్లో పాండు బ్రెడ్ పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్





షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 9 నగర నిజం నందిగామ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగా నర్సింహా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కు సంకల్పంతో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమం మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ జిల్లెల్ల రామ్ రెడ్డి,మార్కెట్ కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు క్రిష్ణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ మాజి ఎంపీటీసీలు కొమ్ము క్రిష్ణ, కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి , సీనియర్ నాయకులు రఘు నాయక్,బాల్ రెడ్డి, వీర్లపల్లి నర్సింహా, శ్రీకాంత్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహా ,శంకరయ్య, మాజీ సర్పంచ్ రజినీత వీరేందర్ గౌడ్,విల్లగె ప్రెసిడెంట్ ఆకుల జ్ఞానీశ్వర్, జగ్గా శేఖర్, సూక్య నాయక్,అన్వార్, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వెంకట్ చారి, గుండాల అనిల్, , సింగల్ విండో డైరెక్టర్లు దార లింగం,శివగాళ్ల సుమన్, మొగలిగిద మధు,తదితరులు వెంకట్ రెడ్డి,రామస్వామి, రూప్ సింగ్,ఎస్.టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్ పాల్గొన్నారు.

# తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా కచ్చి ఓవైస్ నియామకం

**అభినందించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి...**



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 9:తాండూరు నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గా పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన కచ్చి ఓవైస్ను నియమిస్తున్నట్లుగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి క్యాంపు కార్యాలయం ద్వారా ఓ ప్రకటనలో తెలిపారు.అదే విధంగా నూతనంగా వెలువడిన యూత్ కాంగ్రెస్ ఫలితాల్లో విజయం సాధించిన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ, మండల అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియాజేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, సోషల్ మీడియాలో ప్రతిపక్ష నాయకులు చేసే తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు ఖండించాలని యూత్ కాంగ్రెస్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ లకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సూచించారు.

# ప్రైవేటు స్కూల్ బస్సుకు తప్పిన భారీ ప్రమాదం

**బస్సు కండిషన్ లో లేదు పాఠశాల యజమాన్యానికి తెలిపిన పట్టించుకోలేదు:డ్రైవర్ సత్యనారాయణ**

**ఘటన స్థలాన్ని సందర్శించిన మేడ్చల్: సిఐ సత్యనారాయణ**









మేడ్చల్ డిసెంబర్ 09( నగర నిజం)మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ మాదారం వద్ద చాణిక్య విజన్ స్కూల్ కు పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ నిర్లక్ష్యంతో బస్సును నడపడం వలన బస్సు పక్కనే ఉన్న పంట పొలాలలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో దాదాపు 20 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. విద్యార్థుల తల్లిదండ్రుల కథనం ప్రకారం మేడ్చల్ లోని చాణిక్య విజన్ స్కూల్ కు చెందిన ఏపీ 28 టి ఏ 8641 నెంబర్ గల బస్సులో దాదాపు 30 మంది విద్యార్థులతో మధ్యాహ్నం మూడున్నర తర్వాత పాఠశాల నుండి బయలుదేరింది. మధ్యలో గిర్మాపూర్, రాయిలాపూర్ గ్రామాలలో విద్యార్థులను దింపి బండ మాదారం గ్రామానికి వెళుతుండగా మధ్యలో డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల అదుపుతప్పి పక్కనే ఉన్నా పంట పొలాల లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో బస్సులో ఉన్న 20 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు ఘటన స్థలానికి చేరుకొని విద్యార్థుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. స్వల్ప గాయాలే కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. బస్సు డ్రైవర్ తాగి ఉన్నాడా? లేక నిద్రమత్తులో ఈ ఘటన జరిగిందా అన్నా అనుమానాలు కలుగుతున్నాయి. పేరెంట్స్ ఒకరిద్దరూ డ్రైవర్ పై దాడి చేసినట్టు తెలిసింది.



డ్రైవర్ సత్యనారాయణ ఫైల్ ఫోటో

**టెంపరరీ డ్రైవర్**

బస్సు నడుపుతున్న డ్రైవర్ రెగ్యులర్ డ్రైవర్ కాదని టెంపరరీ డ్రైవర్ అని తెలుస్తుంది. రెగ్యులర్ డ్రైవర్ లీవు పెట్టడంతో సత్యనారాయణ అనే టెంపరరీ డ్రైవర్ కు బస్సు ఇచ్చి పంపించినట్లు తెలుస్తోంది.

**బస్సు కండిషన్ లో లేదు: డ్రైవర్ సత్యనారాయణ**

తాను అప్పటివరకు పడుకున్నానని, ఒకేసారి నిద్రలో నుండి లేపి బస్సు ఇచ్చి పంపడం నిద్ర మబ్బు నుండి పంపడం వల్ల నిద్రలో నుండి తేరుకోలేదని బస్సు డ్రైవర్ సత్యనారాయణ తెలిపారు. బస్సు కండిషన్లో లేదని బస్సు స్టేరింగ్ తింపిన తిరగలేదని, పక్కనే ఉన్న పంట పొలాలకు మళ్లించానని డ్రైవర్ సత్యనారాయణ తెలిపారు. బస్సు కండిషన్లో లేదని పాఠశాల యాజమాన్యానికి తెలిపానని బస్సు డ్రైవర్ సత్యనారాయణ తెలిపారు.

**ఘటన స్థలాన్ని సందర్శించిన మేడ్చల్ :సిఐ సత్యనారాయణ**

బస్సు ప్రమాదం జరిగినటువంటి ఘటన స్థలాన్ని సందర్శించిన మేడ్చల్ సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ బస్సు ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఇట్టి విషయంపై ప్రస్తుతం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



మునిపల్లి, డిసెంబర్ 9 (నగర నిజం) కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మునిపల్లి మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, రాయకోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరు సుధాకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని,సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజారంజక పాలననే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనకు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామ్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ పాండు, యాదయ్య, యూత్ అధ్యక్షులు రాజు , నరేష్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ మహేష్ కుమార్, అమరేష్ , ఎల్లప్ప, సంగమేశ్వర్ మండల కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ పట్టణంలో బిర్లా ఓపోస్ పెయింటింగ్ షోరూం ప్రారంభం



మేడ్చల్ డిసెంబర్ 09 (నగర నిజం)మేడ్చల్ పట్టణంలో నూతనంగా బిర్లా ఓపస్ పెయింటింగ్ షోరూంను ఆ సంస్థ చైర్మన్ ఆఫీస్ హెడ్ ఆదిత్య,సీఈఓ రక్షిత్ సోమవారం ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను బిర్ల ఒపస్ మేడ్చల్ షోరూం నిర్వాహకులు సోహన్ శాలువా కప్పి సన్మానం చేశారు. నిర్వాహకులు సోహన్ చౌదరికి చైర్మన్ హెడ్ ఆఫీస్ ఆదిత్య,సీఈఓ రక్షిత్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బిర్లా ఓపస్ పెయింట్స్ మేడ్చల్ షోరూం నిర్వాహకులు సోహన్ చౌదరి మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటు ధరల్లో తమ వద్ద పెయింట్లు లభిస్తాయని తెలిపారు. ప్రతి ఖరీదులో అదనంగా 10% రాయితీని కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో బిర్లా ఓపస్ పెయింట్స్ ఉద్యోగులు, షోరూం నిర్వాహకుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి...**



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 9:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవలతో డిసెంబర్ 1 నుండి 8 వరకు ఎంతో ఘనంగా విజయొత్సవలు జరుపుకోవడం జరిగింది.ఈ విజయోత్సవాలలో భాగస్వామ్యం అయిన డివిజన్ స్థాయి, మండల్ స్థాయి అధికారులు, పోలీస్ శాఖ, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ సోదరులతో పాటు అన్ని శాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులకు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలునా తాండూరు నియోజకవర్గ ప్రజలకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తుట్లుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు.అదే విధంగా ఈ వారం రోజులు ప్రజా క్షేత్రంలో గ్రామ గ్రామాన క్షేత్ర స్థాయిలో పర్యటించడం వల్ల తాండూర్ ప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో అవగాహన వచ్చిందని నేటి నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో తాండూర్ ప్రజల గొంతుకనై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి తెలిపారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# అక్కారం గ్రామం ఇందిరమ్మ కమిటీ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా చిరు సన్మానం

**ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాజు యాదవ్ ఆధ్వర్యంలో**



గజ్వేల్ మండలం, డిసెంబర్, 9,(నగరనిజం): గజ్వేల్ పట్టణంలోని కోలాబీ రామ్ గార్డెన్లో నిర్వహించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులుగా ఎన్నికైన మంద అనూష, మెతుకు అనసూయ, బుడిగే సైదమ్మ ,గౌరికారి రాజు, గిరిపల్లి రమేష్ లకు, డిసిసి అధ్యక్షులు,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెతుకు శ్రీనివాస్, భువనగిరి నరసింహులు మంద యాదగిరి, మన్సూర్, మెతుకు నరసింహులు, శివన్న గారి జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ పట్టణంలో దుకాణాల ముందు అక్రమ నిర్మాణాల తొలగింపులో ఉద్రిక్తత

**అడ్డుకున్న దుకాణా దారులు**







మేడ్చల్ డిసెంబర్ 09 (నగర నిజం)మేడ్చల్ పట్టణంలోని మార్కెట్లో దుకాణాల ముందు సోమవారం అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న సమయంలో కొద్దిసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. వ్యాపారులు అడ్డుకొని మున్సిపల్ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్ రెడ్డి జెసిబి డ్రైవర్ ను లాగడంతో కింద పడిపోయాడు. మర్రి శ్రీనివాస్ రెడ్డి కాంప్లెక్స్ ముందు కూడా ఆక్రమణలు తొలగించారు. శ్రీనివాస్ రెడ్డి, వ్యాపారులు, అధికారులను అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ సిబ్బంది కూల్చివేతలు ఆపలేదు. ఎస్.బి.ఐ బ్యాంక్ నుండి నుంచి తుమ్మచెరువు వరకు భారీ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైపులైన్ పనులు చేస్తున్నందున ఆ దారిని మూసివేసి ట్రాఫిక్ ను మార్కెట్ నుండి మళ్ళిస్తున్నారు. ట్రాఫిక్ కు ఇబ్బంది కాకుండా ఆక్రమణలు తొలగిస్తున్నారు. మంగళవారం కూడా ఆక్రమణలు తొలగిస్తామని కమిషనర్ బి నాగిరెడ్డి తెలిపారు. కాగా జెసిబి డ్రైవర్ ను పైనుంచి లాగగా కింద పడినప్పటికీ పోలీసులకు ఫిర్యాదు చేయలేదు.

# కుకునూరు పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో**



కుకునూరు పల్లి మండలం, డిసెంబర్, 9,(నగర నిజం): మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విరుపాక శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఏఐ సిసి అగ్రనేత సోనియాగాంధీ 78వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో నేటి నుండి చీఫ్ మినిస్టర్ కప్ 2024 పోటీలు- ఎంపీడీవో మున్ని

**ఇన్ ఫ్రంట్ జీసస్ స్కూల్ మైదానంలో మండల స్థాయి క్రీడా పోటీలు**
**పోటీలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**డిసెంబర్ 10 నుండి 12 వరకు సాగనున్న పోటీలు**

రాజేంద్రనగర్, డిసెంబర్ 9(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో నేటి నుండి చీఫ్ మినిస్టర్ కప్ 2024 మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమవుతాయని ఎంపీడీవో జి.మున్ని సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. శంషాబాద్ పరిధిలోని ఇన్ ఫ్రంట్ జీసస్ స్కూల్ మైదానంలో డిసెంబర్ 10 నుండి 12 వ తేదీ వరకు మూడు రోజులపాటు మండల స్థాయి క్రీడా పోటీలు కొనసాగుతాయని మున్ని వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం నాడు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ క్రీడా పోటీలను ప్రారంభిస్తారని చెప్పారు. ఈ మేరకు సోమవారం నాడు ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ తో కలిసి ఎంపీడీవో మున్ని ఇన్ ఫ్రంట్ జీసస్ స్కూల్ మైదానాన్ని సందర్శించారు. ఈ నేపథ్యంలో ఫిజికల్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, పుష్పలత, తిరామకృష్ణ రామకృష్ణ యాదయ్య తో సమీక్షించిన వారు క్రీడా పోటీల కోసం అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు. మరోవైపు క్రీడా పోటీలకు అవసరమైన సదుపాయాలను కల్పించాలని ఎంపీడీవో మున్ని, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు ను కోరారు. ఇప్పటికే గ్రామస్థాయి క్రీడా పోటీలు పూర్తయ్యాయని, గ్రామస్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు మండల స్థాయి పోటీల్లో పాల్గొంటారని మున్ని, లక్ష్మణ్ నాయక్ వెల్లడించారు. మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయి క్రీడా పోటీలకు పంపిస్తామని ప్రకటించారు.

# వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి పేట ఎంఎల్ఏ వినతి



నారాయణపేట డిసెంబర్ 9 (నగర నిజం ): తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారిని సోమవారం నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి కలిశారు. పేట నియోజకవర్గంలో గల పలు సమస్యలను మంత్రి గారినికలిసి నియోజకవర్గంలోని సమస్యలను వివరించి, వైద్య రంగంలో మౌలిక సదుపాయాల గురించి చర్చించారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ లో సమస్యలు మరియు అవసరాల గురించి వినతి పత్రం అందజేశారు.

# తెలంగాణ సమాజం సోనియా గాంధీని మరవద్దు

## జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9 ( నగరనిజం ) : తెలంగాణ ప్రజల దశాబ్దాల కల నెరవేర్చింది తల్లి సోనియమ్మ అని రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి అన్నారు. అందుకే తెలంగాణ సమాజం సోనియా గాంధీని ఎప్పటికీ గుర్తించుకుంటుందని అన్నారు. సోమవారం తల్లి సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని గాంధీభవన్లో నిర్వహించిన బ్లడ్ డొనేషన్ క్యాంపులో ఆయన పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తెలంగాణకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చిందన్నారు. సోనియా గాంధీ కృషి వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. అమరుల త్యాగాలను చూసి చలించి అప్పటి యూపిఎ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రం ఇచ్చి తెలంగాణ కలను సాకారం చేసిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా రైతులకు, ప్రజలకు అనేక రకాల ప్రోత్సహకాలను అందించిన ఘనత సిఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. తెలంగాణలో ఇందిరమ్మను గుర్తు తెచ్చుకునేలా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజల ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుచుకుంటుందన్నారు. 60 ఏళ్ల తెలంగాణ కలలను సాకారం చేసిన ఘనత సోనియా గాంధీకే దక్కిందన్నారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తం దానం చేయడం అభినందనీయమని అన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రక్తం దానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాచర్ల అమరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సమాజం సోనియా గాంధీని మరవద్దు

## కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9 ( నగరనిజం ) : తెలంగాణ సమాజం సోనియా గాంధీని ఎప్పటికి గుర్తుంచుకుంటుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా సోమవారం యాచారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. అనంతరం మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ...నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల చిరకాల కోరిక తీర్చి, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు భావితరాలకు తెలిసే విధంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ఉత్సవాలను ఒక పండుగ లాగా జరుపుకుంటుంటే బీఆర్ఎస్ నాయకులకు కంటగింపుగా ఉందన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలపకపోగా అసెంబ్లీ నుండి పారిపోయిన ప్రతిపక్షం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజం సోనియా గాంధీకి రుణపడి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు, డైరెక్టర్ మస్కు నరసింహ, ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంకాల దాసు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులాబ్ అక్బర్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జయప్రకాష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశవర్కర్లపై పోలీసుల దాడి అమానుషం

**ఆశా అక్కాచెల్లెళ్ల హామీలను వెంటనే నెరవేర్చాలి**

**కుంట్లూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్దిటి శ్రీనివాస్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9 ( నగరనిజం ) : ఆశా వర్కర్లు తమ జీతాలు పెంచాలని హైదరాబాదులోని డీఎంఎచ్ఎస్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసిన ఆశ వర్కర్లపై పోలీసుల దాడి అమానుషం అని కుంట్లూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్దిటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఒక వైపు తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు చేస్తున్నామని గొప్పలు చెబుతూ, మరోవైపు క్షేత్రస్థాయిలో విశిష్ట సేవలందించే ఆశ వర్కర్లపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశా వర్కర్ల వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, తదితర హామీలను ఇచ్చారని, ఇపుడు ఆ హామీలను అమలు చేయాలంటూ ఆశా అక్కాచెల్లెళ్ళు రోడ్డెకితే పోలీసులతో ఇష్టానుసారంగా దాడులు చేయడం, కొట్టించడం దుర్మార్గమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలకు సేవలందించే ఆశా వర్కర్లకు నిరసన తెలిపే హక్కు లేదా ? సమస్యలు పరిష్కరించాలి అడిగే హక్కు లేదా ? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవహరిస్తున్న నిరంకుశ విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రేవంత్ రెడ్డి మోసాలను,అరాచకాలను ప్రజల్లో ఎండగడుతామని హెచ్చరించారు. ఆశా వర్కర్లు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఆశవర్కర్ల జీతాలను పెంచాలన్నారు. ఆశవర్కర్లకు రూ.18 వేల ఫిక్సుడు వేతనం ఇవ్వాలన్నారు. ఆశాలకు ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఆశాలకు రూ.10 లక్షల ఇన్సూరెన్సు సౌకర్యం కల్పించాలన్నారు. లెప్రసీ డబ్బులను కూడ వెంటనే చెల్లించాలన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీన వేతనాలు చెల్లించాలన్నారు. ఆశా కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఆశా వర్కర్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

# తెలంగాణ ప్రజల దశబ్ధాల కల నెరవేర్చింది తల్లి సోనియమ్మ

**తెలంగాణ సమాజం సోనియా గాంధీని మరవద్దు**
**గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూధన్ రెడ్డి**
**మార్కెట్ వైస్ చైర్మన్ సిహెచ్.భాస్కరచారి,**





ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9 ( నగరనిజం ) : తెలంగాణ ప్రజల దశాబ్దాల కల నెరవేర్చింది తల్లి సోనియమ్మ అని గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూధన్ రెడ్డి అన్నారు. అందుకే తెలంగాణ సమాజం సోనియా గాంధీని ఎప్పటికీ గుర్తించుకుంటుందని అన్నారు. సోమవారం సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని బాటసింగారంలోని గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ లో పాలకవర్గం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మలక్పేట్ యశోద హాస్పటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ ఛైర్మన్ చిలుక మధుసూధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో హమాలీలు, రైతులు, వర్తకులు, మార్కెట్ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు పలు రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తెలంగాణకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చిందన్నారు. సోనియా గాంధీ కృషి వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. అమరుల త్యాగాలను చూసి చలించి అప్పటి యూపిఎ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రం ఇచ్చి తెలంగాణ కలను సాకారం చేసిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా రైతులకు అనేక రకాల ప్రోత్సహకాలను అందించిన ఘనత సిఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. తెలంగాణలో ఇందిరమ్మను గుర్తు తెచ్చుకునేలా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజల ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుచుకుంటుందన్నారు. సోనియా గాంధీకి తెలంగాణ సమాజమంతా ఎప్పటికీ రుణపడి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ ఛైర్మన్ సిహెచ్.భాస్కరచారి, డైరెక్టర్లు రఘుపతిరెడ్డి, అంజయ్య, గణేష్ నాయక్, వెంకట్ గుప్తా, ఇబ్రహీం, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, యశోద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అరవింద్, డాక్టర్ మౌనిక, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ సూర్య, వాసుకిరణ్, శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ' సీఎం రేవంత్ రెడ్డి ఏడాది పాలన భేష్ '

## అన్ని రంగాల్లో శరవేగంగా పురోగతి దిశగా అడుగులు

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చరిత్రలో నిలిచిపోయే ఘట్టం

## రైతుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి

## రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9 ( నగరనిజం ) : పదేళ్ల తర్వాత రాష్ట్రంలో అధికార మార్పిడి వల్ల సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో శరవేగంగా పురోగతి దిశగా అడుగులు ముందుకేస్తోందని, కేవలం ఎడాది ఆయన పాలనలో అన్ని వర్గాల సంక్షేమానికి ఇతోధికంగా కృషి చేస్తున్నారని రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య  కొనియాడారు. పేదలు, దళితులు, బీసీలు, మైనారిటీ వర్గాల బాగుకోసం, వారి సాంఘికపరంగా అభివృద్ధికి, వివిధ సంక్షేమ పథకాలు సమర్ధంగా అమలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో సంవత్సర పాలన భేష్ గా ఉందని, సంక్షేమ పథకాలు, అభివృద్ది కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నారని, శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతులు కల్పన, స్వదేశీ, విదేశీ పెట్టుబడుల ద్వారా రాష్ట్రం అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధిస్తోందన్నారు. అనేకమంది యువత, నైపుణ్యత కల్గిన వారికి ఉద్యోగాల అవకాశాలు మెరుగుయ్యావని, రైతులకు రుణమాఫీ స్కీం, తొలిసారిగా రాష్ట్ర చరిత్రలో మహిళలకు ఆర్టీసీ బస్ లో ఉచిత ప్రయాణాల ద్వారా వారిలో ఆర్థిక భారాన్ని తగ్గించామని ఆయన వివరించారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కృతనిశ్చయంతో పనిచేస్తుందని, ప్రజా ప్రయోజలకే అద్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. సుమారు 50 వేల మందికి పైగా యువతకు ప్రభుత్వ వివిధ శాఖల్లో ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామన్నారు. రైతుల అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు. రైతన్నలు బాగుండాలనేదే సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన లక్ష్యమని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చరిత్రలో నిలిచిపోయే ఘట్టం అన్నారు. ప్రజల ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం నడుచుకుంటుందన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసాను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. రైతన్నలు ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.

# ఆశవర్కర్లపై పోలీసుల దాడి అమానుషం

## ఆశాలు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్డెక్కితే దాడుల ?

## ఆశా అక్కాచెల్లెళ్ల హామీలను వెంటనే నెరవేర్చాలి

## బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు బద్రీనాథ్ గుప్త



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9 ( నగరనిజం ) : ఆశా వర్కర్లు తమ జీతాలు పెంచాలని హైదరాబాదులోని డీఎంహెచ్ఎస్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసిన ఆశ వర్కర్లపై పోలీసుల దాడి అమానుషం అని మంచాల మండల బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్త అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఒక వైపు తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు చేస్తున్నామని గొప్పలు చెబుతూ, మరోవైపు క్షేత్రస్థాయిలో విశిష్ట సేవలందించే ఆశ వర్కర్లపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశా వర్కర్ల వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, తదితర హామీలను ఇచ్చారని, ఇపుడు ఆ హామీలను అమలు చేయాలంటూ ఆశా అక్కాచెల్లెళ్ళు రోడ్డెకితే పోలీసులతో ఇష్టానుసారంగా దాడులు చేయడం, కొట్టించడం దుర్మార్గమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలకు సేవలందించే ఆశా వర్కర్లకు నిరసన తెలిపే హక్కు లేదా ? సమస్యలు పరిష్కరించాలి అడిగే హక్కు లేదా ? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆశా వర్కర్లు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవహరిస్తున్న నిరంకుశ విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఆశవర్కర్ల జీతాలను పెంచాలన్నారు. ఆశవర్కర్లకు రూ. 18 వేల ఫిక్సుడు వేతనం ఇవ్వాలన్నారు. ఆశాలకు ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఆశాలకు రూ.10 లక్షల ఇన్సూరెన్సు సౌకర్యం కల్పించాలన్నారు. లెప్రసీ డబ్బులను కూడ వెంటనే చెల్లించాలన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీన వేతనాలు చెల్లించాలన్నారు. ఆశా కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.

# పాఠశాల స్థాయి నుంచే కష్టపడి చదవాలి


## విద్యార్థులకు సీఐ కృష్ణంరాజు సూచన



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9 ( నగరనిజం ) : విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే కష్టపడి చదవాలని హైదారాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ సీఐ కృష్ణంరాజు సూచించారు. సోమవారం యాచారం మండల పరిధిలోని మేడిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణంరాజు మాట్లాడుతూ... విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రాథమిక పాఠశాల దశలోనే దృఢమైన పునాది వేసుకోవాలని అన్నారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు నిరంతరం విద్యపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు గొప్పగా చదివి తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆకాంక్షించారు. మొబైల్ ఫోన్లకు, టీవీలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి గొప్ప ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజన విషయంలో నాణ్యత పాటించాలని మధ్యాహ్నం భోజన కార్మికులకు సూచించారు. మెనూ ప్రకారం ఆహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ తేజంరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యుల పాలిట ఆపన్న హస్తం ' సీఎంఆర్ఎఫ్ '

## ఆదిభట్ల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెనమోని రమేష్



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9 ( నగరనిజం ) : ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని ఆదిభట్ల మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెనమోని రమేష్ అన్నారు. ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని మంగళ్పల్లి గ్రామానికి చెందిన ఉప్పల అక్షయ్ కు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంజూరైన రూ.19 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెనమోని రమేష్ బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా చెనమోని రమేష్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఆరోగ్య శ్రీ పథకంలో కవరేజ్ లేని వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూతనందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సంక్షేమ పథకాలు పేదలకు బాసటగా నిలుస్తున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంత అండగా నిలుస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో నేరుగా ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. ప్రజా ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని చెప్పారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను సమర్థవంతంగా నెరవేరుస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్నాటి యాదగిరి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

## సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిరెడ్డి  బలవంత్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9 ( నగరనిజం ) : పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాయపోల్ మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సర్పంచుల పెండింగ్ బిల్లుల చెల్లింపులో జాప్యం వహించొద్దని అన్నారు. సర్పంచుల పెండింగ్ బిల్లుల చెల్లింపులో జాప్యం వహిస్తున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఛలో అసెంబ్లీ కార్యక్రమ పిలుపులో భాగంగా సోమవారం సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిరెడ్డి బల్వంత్ రెడ్డిని పోలీసులు ముందస్తుగా అరెస్టు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆ అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు అడిగితే అక్రమ అరెస్టులు, గృహ నిర్భంధాలు చేయడం హేయమైన చర్య అన్నారు. పెండింగ్ బిల్లులు ఏడాది కాలంగా అడిగిన ఇప్పటివరకు చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా గ్రామాలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.1500 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్ని అక్రమ అరెస్టులు చేసినా ఉద్యమం ఆపేది లేదన్నారు. సర్పంచులు సకాలంలో అప్పులు చేసి  మరీ అభివృద్ధి పనులను చేపడితే ఇప్పటివరకు చెల్లించకపోవడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలో కనీసం సర్పంచుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సర్పంచులు అప్పులు చేసి మిత్తి కట్టలేక ఆత్మహత్యలు చేసుకున్న దుస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. ఎన్ని అరెస్టులు చేసినా ఉద్యమం ఆపేది లేదని హెచ్చరించారు. సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

# ' విద్యార్థులు సాంప్రదాయాలను గౌరవించాలి '

## సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ జి.నాగయ్య

## సిద్ధార్థ కళాశాలలో ఘనంగా సాంప్రదాయ దినోత్సవం




ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9 ( నగరనిజం ) : విద్యార్థులు సాంప్రదాయాలను గౌరవించాలని సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ జి.నాగయ్య అన్నారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం అంగరంగ వైభవంగా సాంప్రదాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో సందడి చేశారు. నృత్యాలు బతుకమ్మ ఆటపాటలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో అన్ని రాష్ట్రాలకు సంబంధించిన సాంప్రదాయాలను తెలంగాణ బోనాలు, బతుకమ్మ ఆంధ్రప్రదేశ చెందిన సంక్రాంతి కేరళకు చెందిన ఓనం, తమిళ కర్ణాటక, ఒరిస్సా, బీహార్, పంజాబ్, మధ్యప్రదేశ్, గుజరాత్ భాషలకు సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహార వ్యవహారాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ జి నాగయ్య హాజరై మాట్లాడుతూ... విద్యార్థులు సాంప్రదాయాలను గౌరవించాలని సూచించారు. సాంప్రదాయాలకు అనుగుణంగా విద్యార్థులు నడుచుకోవాలని తెలిపారు. సాంప్రదాయాలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. సాంప్రదాయాలకు అనుగుణంగా నడుచుకుంటే అంతా మంచే జరుగుతుందన్నారు.  సాంప్రదాయాలలో ఆధ్యాత్మికం వెల్లివిరుస్తుందన్నారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు వివరించారు. కేవలం చదువులకే కాకుండా ప్రతి రంగంలో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ విజయ రహస్యమని ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ బాబు బోధించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ డాక్టర్ ప్రదీప్ కుమార్, డైరెక్టర్ జి. భగత్, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ డాక్టర్ సునీత, డాక్టర్ కృష్ణ, అర్జునరావు, ఆల్ హెచ్వోడీస్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.

మెదక్ బ్యూరో /నగర నిజం: తూప్రాన్: తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో సోనియాగాంధీ 60 ఏళ్ల పుట్టినరోజు వేడుకలను తూప్రాన్ పురపాలక సంఘంలో తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, శ్రీశైలం గౌడ్, కుమ్మరి రఘుపతి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తూప్రాన్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, నేత మహేందర్ రెడ్డి ,నాగరాజ్ గౌడ్ ఉమార్, చిట్టి మిల అనిల్, అజర్ సమీర్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# డిఎస్ రైస్ అమ్మితే సమాచారం ఇవ్వాలి సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు



మెదక్ బ్యూరో/ నగర నిజం:తూప్రాన్ టోల్గేట్ వద్ద సివిల్ సప్లై అధికారుల తనిఖీలు ..లారీల లో పిడిఎస్ రైస్ వెళుతున్నాయన్న అనుమానం తో రెండు లారీలలో తనిఖీలు ..రైస్ దొరక పోవడంతో వెనుదితిగి వెళ్లిపోయిన స్టేట్ సివిల్ సప్లై విజిలెన్స్ అధికారులు ..లారీ లో పూర్తిగా సర్ఫ్ ప్యాకెట్లు లోడు ఉన్నాయి ..పిడిఎస్ రైస్ అమ్మితే సమాచారం ఇవ్వాలి: సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు





మెదక్ బ్యూరో / నగర నిజం: చేగుంట : గాంధీ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో భారతదేశానికి స్ఫూర్తి ప్రధాత.. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నేరవేర్చిన తల్లి.. శ్రీమతి సోనియా గాంధీ కిలి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకలు నిర్వహించారు లిఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాజీ ఎంపీపీ మాసులు శ్రీనివాస్ ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ మొజమీల్,మహేష్ ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్ కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్ పిసెర్మెన్ సోమ వెంకటేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ ఉపాధ్యక్షులు మద్దూరి రాజు దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అంకాన్నగారి సాయి కుమార్ గౌడ్ యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ మైనారిటీ సెల్ అధ్యక్షులు తయబ్ జిల్లా మహిళా నాయకురాలు కురుమ లక్ష్మి సీనియర్ నాయకులు పుర్ర అగం శంకరయ్య,అశోక్,స్వామి, సంతోష్ ,శ్రీను నాయక్, కిషన్ నాయక్ భాస్కర్ నాయక్,శ్రీను నాయక్, నజీర్ వివిధ గ్రామ అధ్యక్షులు యూత్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కందుకూరు విద్యుత్ అధికారి ఏఈ వేణుగోపాల్ రెడ్డి**

మహేశ్వరం డిసెంబర్ 09 (నగరనిజం) :పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరయం ఏర్పడుతుందని కందుకూరు విద్యుత్ అధికారి ఏఈ వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు, మఖాన్ దెబ్బడగూడ ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు తొలగించడం కోసం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు, ముచ్చర్ల ఫీడర్ ముచ్చర్ల గేట్ సమీపంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు, కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నాయకుని బాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9, (నగర నిజం):చింతల్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాల్ రెడ్డి జన్మదిన వేడుకలుఘనంగా నిర్వహించారు. అనంతరం షాపూర్ నగర్ లోని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వక కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్. శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు. గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ త్యాగాలను భారత ప్రజలు మరువలేరు

**తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ.**
**ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడా ఐలయ్య గౌడ్.**





కుత్బుల్లాపూర్,డిసెంబర్,(నగర నిజం): జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ గూడవరమ్మ కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదినాన్ని ఘనంగా మహిళలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్. పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ సేవలు భారత ప్రజలు మరువలేరని అన్నారు తన కండ్ల ముందే అత్త ఇందిరాగాంధీ భర్త రాజీవ్ గాంధీ ఉగ్రవాదుల చేతు లో రక్తం చిందించి బలిదానమైన నిబ్బర గుండెతో భారత దేశ ప్రజల పక్షాన నిలబడి భారత లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడింది ప్రధానమంత్రి అవకాశం వచ్చిన వదులుకొని పీవీ నరసింహారావు మన్మోహన్ సింగ్ లను ప్రధానిగా నిర్ణయించి కార్మికులకు అసంఘటిత రంగ కార్మికులకు బీమా చట్టాన్ని గ్రామీణ కార్మికులకు ఉపాధి పథకాన్ని తీసుకొచ్చి భారత ప్రజలకు అందించారు తెలంగాణ సాధనకు కొట్లాడింది సబ్బండ జాతులు తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ. అని అన్నారు. సోనియాగాంధీ రుణం తీర్చుకోవడానికి తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలను మహాలక్ష్మి రుణమాఫీ 50వేలపై నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించి ఇది ప్రజా ప్రభుత్వం మహిళా ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని నిరూపించారు తెలంగాణ ప్రజలు ప్రభుత్వ విజయోత్సవ సభ సోనియాగాంధీ. జన్మదిన పండుగను జరుపుకుంటున్నారు ఈ కార్యక్రమంలో. మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ. కాంగ్రెస్ నాయకులు ఏం జనార్ధన్ కాంగ్రెస్ మహిళా నాయకులు మంగా సులోచన ఝాన్సీ సత్యలక్ష్మి భాగ్య బండి యాదగిరి శేఖర్ పెద్ద ఎత్తున మహిళలు కదిలి వెళ్లారు.

# ఆశ కార్మికులపై అధికారులు వేధింపులు ఆపాలి

**కుత్బుల్లాపూర్ సిఐటియు మండల నాయకులు దేవానందం పసల అంజయ్య.**



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9,( నగర నిజం): ఆశాలపై ప్రభుత్వ అధికారుల వేధింపులకు నిరసనగా సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం షాపూర్ నగర్ సాగర్ హెూటల్ చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో. సిఐటియు కుత్బుల్లాపూర్ మండల నాయకులు ఈ దేవదానం పసుల అంజయ్యపాల్గొన రు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశాలు చాలీచాలని వేతనాలతో బతుకీడుస్తున్నారని చాలా సంవత్సరాల నుండి ఆశలకు కనీస వేతనం అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలు అందించింది ఆశాలేనని ఇప్పటికీ లెప్రసీ హెచ్ఐవి రోగులను అక్కున చేర్చుకుని వాళ్లకు కావాల్సిన వైద్యాన్ని అందిస్తున్నది ఆశలేనని అలాంటి ఆశ వర్కర్లను ప్రభుత్వ అధికారులు హీనంగా చూస్తూ ఈసాడింపులకు అవమానాలకు గురి అవుతున్నారని తమ చెప్పు చేతలలో మెలగకపోతే వాళ్ల యొక్క ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆశాలపై పెత్తనం తగ్గించాలని లేనిపక్షంలో అధికారులు అనధికారికంగా చేస్తున్న వ్యాపారాలను బహిర్గతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో. కీలుకాని లక్ష్మణ్, శ్రీనివాస్ ఖలీల్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

**ఫిర్యాదులను పెండింగులో పెట్టొద్దు**
**అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు**



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9 ( నగరనిజం ) :ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారూ. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (52) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ %-% 45, ఇతర శాఖలకు %-% 07, మొత్తం 52 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫైల్స్ పెండింగ్ పెట్టకుండా నిబంధనల ప్రకారం పనుల చేయాలని అన్నారు. పెండింగు పనులను ముందుగా పరిష్కరించాలని, కింది స్థాయిలో శాఖ పని తీరును పరిశీలించి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేసి పనులు పెండింగులో లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు.

# సోనియా గాంధీ చొరువతోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది

**మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంగరిగళ్ల లాజర్**



మహేశ్వరం డిసెంబర్ 09 (నగరనిజం) :సోనియా గాంధీ నాయకత్వంతోనే తెలంగాణ రాష్ట్ర కల సహకారమైందని మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంగరిగళ్ల లాజర్ పేర్కొన్నారు, మహేశ్వరం మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టి నాయకులు వత్తుల రఘుపతి కాకి ఈశ్వర్ లతో కలిసి ఆయన సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు సోనియాగాంధీ చొరవతోటే తెలంగాణ రాష్ట్ర కళా సహకారమైందని వారు గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో స్వర్ణగంటి సుభాష్ అవుల యాదయ్య, చేపంగి ప్రవీణ్ అల్లె కుమార్, రాజు నాయక్, అంద్యా నాయక్, పాండు నాయక్, తదితరులు పాల్గొన్నారు,

# కాంగ్రెస్ తోనే నిరుపేదలకు సొంతింటి కల

**కందుకూరు మండల్ కోఆర్డినేటర్ ఎండి అప్జల్ బేగ్**



మహేశ్వరం డిసెంబర్ 09 (నగరనిజం) :కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదలకు సొంతింటి కల నెరవేరుతుందని కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎండి అప్జల్ బేగ్ పేర్కొన్నారు, రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని నేదునూరు గ్రామంలో యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ జన్మదినం పురస్కరించుకొని నిరుపేదలకు సొంతింటి కల నెరవేరాలని లక్ష్యంతో నిరుపేదలను గుర్తించి వారి వివరాలను ఇందిరమ్మ ఆప్ లో వివరాలను నమోదు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో అర్హులైన నిరుపేదలను గుర్తించడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ సెక్రటరీ రాజేష్ గౌడ్ గంగుల ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొర్ర సురేష్ వరికుప్పల బాబు మాధవరెడ్డి అంకగళ్ల దర్శన్ సంజీవరెడ్డి బోయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రివైవ్ చర్చ్ వ్యవస్థాపకులు పాస్టర్ మోసెస్ ఆధ్వర్యంలో ఘనంగా మ్యూజిక్ ఫెస్ట్










ఎల్బీనగర్ /నగర నిజం : ఎల్బీనగర్ సితార గ్రాండ్ లోని రివైవ్ చర్చ్ వ్యవస్థాపకులు పాస్టర్ మోసెస్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు మనసురాబాద్ పరిధిలోని ఎంఈ రెడ్డి గార్డెన్స్ లో మ్యూజిక్ ఫెస్ట్ ఎంతో కనుల పండగగా జరిగింది. ఇందులో భాగంగా ప్రముఖ సంగీత గాయని గాయకులు తమ పాటలు, సంగీతంతో అందర్నీ ఆకట్టుకున్నారు. కేక్ కటింగ్, క్యాండిల్ లైటింగ్ ఎంతో ఘనంగా జరిగాయి. ఈ మ్యూజిక్ ఫెస్ట్ కు సంఘ పెద్దలు పాల్గొని సువార్తను అందించారు. ఈ సందర్భంగా రివైవ్ చర్చ్ వ్యవస్థాపకులు పాస్టర్ మోసెస్ మాట్లాడుతూ...మా ఆహ్వానాన్ని మన్నించి ఇక్కడికి విచ్చేసిన సంఘ పెద్దలకు దైవజనులకు దైవ సేవకులకు విశ్వాసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మ్యూజిక్ ఫెస్ట్ ఇక్కడ మొదటి సంవత్సరం ఏర్పాటు చేశామని... యేసు కృపతో ప్రతి సంవత్సరం ఇంతే ఘనంగా నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాల నుండి దైవజనులు, దైవ సేవకులు, విశ్వాసులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారని అన్నారు. అలాగే తమ చర్చ్ లో ప్రతి ఆదివారం ఆరాధనలు, ప్రార్థనలు, సువార్త జరుగుతుందని తెలిపారు . ఆ ఏసుప్రభు దయ వల్ల ప్రజలందరు బాగుండాలని కోరారు. అనంతరం దైవ సేవకులకు ఆయన క్రిస్మస్ గిఫ్ట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు, దైవజనులు, విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈ నెల 11,12,13 తేదీలలో జరిగే క్రిస్మస్ సువార్త సభలకు పెద్ద ఎత్తున పాల్గొనండి






మనసురాబాద్/నగర నిజం : మన్సురాబాద్ పరిధిలోని హెూసన్న పెంతకోస్తు ఫెయిత్ మినిస్ట్రీస్ వారు నిర్వహించు క్రిస్మస్ సువార్త సభలు ఈనెల 11.12.13 సాయంత్రం 6 గంటల నుండి ప్రారంభమవుతున్నాయి. అలాగే 12 13 తేదీలలో స్త్రీల సదస్సు ఉదయం 10 గంటల నుండి ప్రారంభమవుతున్నట్లు మినిస్ట్రీస్ పాస్టర్ నెహెమ్యా రాబర్ట్ తెలిపారు. స్థలం కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో జరుగుతున్నట్లు పేర్కొన్నారు. క్రిస్మస్ సువార్త సభల అనంతరం ప్రేమ విందు ఉంటుందని తెలియజేశారు. ఈ సభలలో భాగంగా దైవజనులచే మంచి వాక్యాలను మనం వింటామని తెలిపారు. ఆ ఏసుప్రభు మహిమల గురించి మంచి సందేశాన్ని ఇస్తారని పేర్కొన్నారు. కావున దైవ సేవకులు, విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఆ దేవుని దీవెనలు అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ ఆ దేవుడు అందరిని చల్లగా చూడాలని ప్రార్థించారు. మరిన్ని వివరాల కోసం 9989653185 నెంబర్ కు డయల్ చేయగలరని కోరారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE